జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

కావలెను
రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.
ప్రతి వాలంటీర్ కు
నెలకు Rs.25,000/-
Salary ఇవ్వబడును.
విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.
ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా
మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.
లేదా ఈ క్రింది నెంబర్
7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 348 విశాఖపట్నం మంగళవారం 15 ఆగష్టు 2023 8 పేజీలు వెల : 5.00

# విద్యాబోధనలో అంతర్జాతీయ ప్రమాణాలు

## కీలకంగా ఎఐ వినియోగం..: సమీక్షలో సిఎం ఆదేశం



అమరావతి బ్యూరో : విద్యాబోధనలో అంతర్జాతీయ ప్రమాణాలు అందుకోవాలని, దీనికోసం ఆర్టిఫిషియల్ ఇంటిలి జెన్స్(ఎఐ)ను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. విద్యాశాఖపై సోమవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎఐలో మరిన్ని అంశాలను నేర్చుకునేం దుకు వీలుగా ఇంటర్నేషనల్ అకడమిక్ కమ్యూనిటీలో ప్రసిద్ధ సంస్థలను భాగస్వామ్యం చేయాల న్నారు. ఎఐలో క్రియేటర్లుగా మారడం ఎలా అన్నది మరొక ప్రధాన అంశమని పేర్కొన్నారు.

# చంద్రయాన్-3వ రౌండ్ పూర్తి

## 16 వ తేదికి నాల్గో రౌండు పూర్తి...




సూళ్లూరుపేట (తిరుపతి) : జులై 14న ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్-3.. సోమవారంతో నెల రోజులు పూర్తి చేసుకుంది. మరో 10 రోజుల్లో జాబిల్లిపై అడుగుపెట్టనుంది. ఈ నేపథ్యంలో చంద్రుడికి స్పేస్ క్రాఫ్ట్ మరింత దగ్గరైంది. చంద్రయాన్-3 కక్ష్య తగ్గింపు ప్రక్రియను విజయవంతంగా నిర్వహించినట్లు ఇస్రో ప్రకటించింది. బెంగళూరులోని ఇస్రో టెలిమెట్రీ, ట్రాకింగ్, కమాండ్ నెట్‌వర్క్ నుంచి ఈ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపింది. దీంతో చంద్రుడుకి, వ్యోమనౌకకు మధ్య దూరం మరింత తగ్గింది. తదుపరి కక్ష్య తగ్గింపు ప్రక్రియను 16వ తేదీన ఉదయం 8.30కి చేపట్టనున్నట్లు ఇస్రో తెలిపింది. తద్వారా అంతరిక్ష నౌక.. చంద్రుడిపై 100 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న కక్ష్యలోకి చేరనుంది. తర్వాత ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి ల్యాండర్ వేరుపడనుంది. ఆ తర్వాత ఈనెల 23న చంద్రుడిపై ల్యాండర్ దిగనుంది.

## గ్యాలంటరీ అవార్డులకు...

## రాష్ట్రపతి ఆమోదం

ఢిల్లీ: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సాయుధ దళాలకు కేంద్రం గ్యాలంటరీ అవార్డులను ప్రకటించింది. సాయుధ దళాలకు ఇచ్చే 76 మంది గ్యాలంటరీ అవార్డులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం ఆమోదం తెలిపారు. ఇందులో నాలుగు కీర్తిచక్ర (మరణానంతరం), 11 శౌర్య చక్ర అవార్డులు ప్రకటించింది. ఇందులో మరణానంతరం ఐదుగురికి కీర్తిచక్ర ఇవ్వనున్నది. 52 మందికి సేవా పతకాలను ముగ్గురికి నౌ సేనా పతకాలు, నలుగురు వాయుసేన పతకాలను ఇచ్చేందుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. అలాగే విధుల్లో అసాధారణమైన సేవలు అందించిన భారత కోస్ట్ గార్డ్ సిబ్బందికి రాష్ట్రపతి తత్రరక్షక్ పతకం, ఐదు తత్రరక్షక్ పతకాలకు సైతం రాష్ట్రపతి ఆమోదం తెలిపారు.









## విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయాలి.

### కుప్పిలి ప్రధానోపాధ్యాయురాలు పద్మకుమారి



ఎచ్చెర్ల :ప్రజాపాలన ప్రతినిధి: శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల మండలం, కుప్పిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 77 వ స్వాతంత్ర దినోత్సవాలలో భాగంగా విద్యార్థులకు సోమవారం చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె. పద్మకుమారి మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు, ఆట, పాటల్లోనూ ముందుండాలని, చిత్రలేఖనంతో విద్యార్థుల్లో ఉండే సృజనాత్మకతను వెలికితీయచ్చని, వారి ఆలోచనా విధానంతో మరింత హుసారుగా ఉంటారన్నారు. చిత్రలేఖన ఉపాధ్యాయులు ఉర్లం. రవితేజ మాట్లాడుతూ క్రిందటి సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు పాఠశాలకు మంచి పేరు తెచ్చారని, ఈ సంవత్సరం శత శాతం ఉత్తీర్ణత అయ్యేవిధంగా ఉపాధ్యాయులంతా కష్టపడుతున్నారన్నారు. ఈ రోజు నిర్వహించిన చిత్రలేఖన పోటీలలో బాల, బాలికలు ఒకరితో ఒకరు, పోటీ పడుతూ చిత్రాలను అందంగా తీర్చిదిద్దారన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ పి.నాగేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు వై.కోటేశ్వరరావు, ఇతర బోధనా, బోధనేతర సిబ్బందితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అందుబాటులో స్వర సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు: ఎమ్మెల్సీ ఎండి రుహుల్లా

**వెలంపల్లి శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా స్వర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో వన్ టౌన్ వస్త్రలత కాంప్లెక్స్ లో మెగా మెడికల్ క్యాంప్: స్వర హాస్పటల్ సీఈవో వెంకట్**



విజయవాడ :ప్రజాపాలన ప్రతినిధి: ఉమ్మడి కృష్ణా జిల్లాలోని పేద, మధ్య తరగతి వర్గాలకు అందుబాటులో స్వర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు సేవలు అందిస్తున్నారని ఎమ్మెల్సీ ఎండి రుహుల్లా, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ అన్నారు. మాజీ మంత్రివర్యులు వెల్లంపల్లి శ్రీనివాస్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం విజయవాడ వన్ టౌన్ వస్త్రలత కాంప్లెక్స్ లో సత్యనారాయణ పురంలోని స్వర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. మెగా మెడికల్ క్యాంపును ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు ఎండీ రూహుల్లా , నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, స్వర హాస్పటల్ సీఈవో వెంకట్ ,కార్పొరేటర్ చటర్జీలతో కలసి వెలంపల్లి శ్రీనివాస్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎండి రుహుల్లా మాట్లాడుతూ...పేద ప్రజల ఆరోగ్యం పై ఇప్పటికే ప్రధాన దృష్టి పెట్టిన జగనన్న నాయకత్వంలోని వైసిపి ప్రభుత్వం వైయస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా అన్ని వ్యాధులకు కార్పొరేట్ హాస్పిటల్లో ఉచితంగా వైద్య సేవలు అందిస్తుందని గుర్తు చేశారు. పేద ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ చేయాలన్న సంకల్పంతో పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెల్లంపల్లి శ్రీనివాస్ ప్రజల చెంతకు వైద్య సేవలు అందిస్తున్నట్లు ఎమ్మెల్సీ ఎండి రుహుల్లా తెలిపారు.స్వర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య బృందం పాల్గొని అర్థోపెడిక్, నెఫ్రాలజి, న్యూరాలజి, జనరల్ మెడిసిన్, యూరాలజి, డెంటల్, స్పైన్ సర్జరీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, గైనకాలజీ ఇతర విభాగాలలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్లు ఆదిత్య ,కార్తీక్ ,శ్వేత ,గరటా రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ రాజా రత్నం, నర్సింగ్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని సేవలు అందించారు.

## నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



కనిగిరి : ప్రజాపాలన ప్రతినిధి: భారతదేశం 76 సంవత్సరాల స్వాతంత్రంలో ఎంతో అభివృద్ధిని ఆస్వాదించుకుని, ప్రపంచ పటంలో భారతదేశానికి ఒక ప్రత్యేకతను చాటుకున్న ఈ స్వాతంత్ర దినోత్సవాన్ని దేశ ప్రజలందరూ ఆనందంగా పండుగ లాగా జరుపుకోవాలని కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఎందరో స్వాతంత్ర సమరయోధుల బలిదానాలకు, ఎందరో అమరవీరులు ప్రాణ త్యాగాలు అర్పించి భారతదేశానికి స్వాతంత్ర సమరభేరి మోగించిన ఈ ఆగస్టు 15 భారతదేశ చరిత్రలో, సూర్య చంద్రాదులు ఉన్నంతకాలం ఎంతో ఘనంగా జరుపుకుంటామని దారపనేని తెలియజేశారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గంలోని ప్రజలందరికీ ఆయన స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## శతాబ్దాల పోరాటం, త్యాగం, అచంచలమైన సంకల్పం

పంద్రాగస్టు.. భారత దేశం పరాయి పాలననుంచి స్వాతంత్ర్యం పొందిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకునే రోజు.. 1947లో బ్రిటీష్ వలస పాలన నుంచి భారతదేశం విముక్తి పొందిన తర్వాత ప్రతి సంవత్సరం ఆగస్టు 15న భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఈ మహత్తర సందర్భం శతాబ్దాల పోరాటం, త్యాగం, అచంచలమైన సంకల్పానికి ముగింపు పలికింది. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయుల అలుపెరగని పోరాటం, ప్రాణత్యాగం ఫలితంగా స్వాతంత్రం సిద్ధించిన రోజును మనం పండుగలా జరుపుకుంటున్నాం.దేశం సాధించిన విజయాలను ప్రతిబింబిస్తూ.. నిరంతర ప్రగతి ఆవశ్యకతను నొక్కి తెలియజేస్తారు. స్వాతంత్ర్య దినోత్సవం అనేది గతానికి సంబంధించిన వేడుక మాత్రమే కాదు.. దేశం ఉజ్వల భవిష్యత్తు కోసం ఎదురుచూసే అవకాశం.. ఇది భారత దేశానికి ఆధారమైన భిన్నత్వంలో ఏకత్వం, ప్రజాస్వామ్య విలువలను గుర్తు చేస్తుంది.స్వాతంత్ర్య దినోత్సవం యొక్క థీమ్ నేషన్ ఫస్ట్.. ఆల్వేస్ ఫస్ట్.. ఈ థీమ్ కష్ట సమయాల్లో కూడా దేశ ప్రయోజనాలకు మొదటి స్థానం ఇవ్వాలనే ప్రాముఖ్యతను గుర్తు చేస్తుందని ప్రభుత్వం తెలిపింది.పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడంతో ఈ రోజు ప్రారంభమవుతుంది.. ఆ తర్వాత దేశభక్తి గీతాలు పాడటం, సాంస్కృతిక ప్రదర్శనలు జాతీయ భావం నింపుతాయి. ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట నుండి దేశాన్ని ఉద్దేశించి ప్రధాని ప్రసంగిస్తారు. రోజంతా భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వం, వైవిధ్యాన్ని ప్రదర్శిస్తూ దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు, కవాతులు జరుగుతాయి. ప్రజలంతా జెండా పండుగలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పిస్తారు. దేశం పట్ల తమకున్న ప్రేమను చాటుకుంటారు. అంతేకాదు.. దేశ ప్రగతి, ముందున్న సవాళ్లను ప్రజలు అంచనా వేసేందుకు ఈ రోజు ఒక సమయంగా ఉపయోగపడుతుంది. రాబోయే తరాలకు బలమైన, సమగ్రమైన, సంపన్నమైన దేశాన్ని నిర్మించాలనే నిబద్ధతను పునరుద్దరించేందుకు స్వాతంత్ర్య దినోత్సవం ఓ మంచిరోజు. 76వ స్వాతంత్ర్య దినోత్సవం: బ్రిటీష్ పాలన నుంచి దేశం స్వాతంత్ర్యం పొందిన ఒక సంవత్సరం తర్వాత భారతదేశం మొదటి స్వాతంత్ర్య దినోత్సవాన్ని 1948 ఆగస్టు 15న జరుపుకున్న వాస్తవం ఆధారంగా 76వ స్వాతంత్ర్య దినోత్సవంగా పరిగణించబడుతుంది. ఇది చాలా సాధారణమైన గణన పద్ధతి. భారతదేశం 15 ఆగస్టు 1947న స్వాతంత్ర్యం లభించిందనే వాస్తవం ఆధారంగా ఈ లెక్కింపు విధానం రూపిందించబడంది. కాబట్టి 2023 అనేది 77వ స్వాతంత్ర్య దినోత్సవం. అయితే ఎక్కువగా 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్నే పరిగణనలోని తీసుకుంటున్నారు. మరో వైపుఆగస్టు 15 వస్తోందనగానే చాలా చోట్ల జాతీయ జెండా రంగుల్లో దుస్తులు అమ్ముతున్నారు. చాలామంది ఇష్టంగా కొనుక్కుని ధరించి దేశభక్తిని చాటుకుంటారు. ఇలా జాతీయ జెండా రంగుల్లో దుస్తులు ధరించడంలో తప్పు లేదు. అయితే దానికి సంబంధించిన కొన్ని నియమాలు మాత్రం పాటించాలి. దీనికి సంబంధించి 2005లో లోక్‌సభ ఒక బిల్లును ఆమోదించింది. భారతీయ పౌరులు గౌరవప్రదంగా ధరిస్తే వారి దుస్తులలో భాగంగా త్రివర్ణాన్ని ధరించవచ్చును అని పేర్కొంది. అయితే 2005లోని సెక్షన్ 2 (ఇ) ప్రకారం జాతీయ జెండాను ఎవరూ నడుము కింద్రి నుంచే ధరించే దుస్తుల్లో వాడరాదు. జాతీయ జెండాను ఎలాంటి డ్రెస్ మెటీరియల్ పైన ముద్రించకూడదు అని స్పష్టం చేసింది.చట్టం ప్రకారం నడుము క్రింద భాగంలో ఎవరూ త్రివర్ణ పతాకాన్ని ధరించకూడదు. కుషన్లు, రుమాలు మరియు లో దుస్తులు వంటి రోజువారి ఉపయోగంలో వాడరాదు. కోడ్ ను ఉల్లంఘిస్తే కనీసం సంవత్సరకాలం జైలు శిక్ష విధిస్తారు. మూడు రంగుల టీ షర్టు, చీర, దుపట్టా లేదా తలపాగా, చెవి పోగులు, బ్యాంగిల్స్ వంటి ఉపకరణాల్లో రంగులు చేర్చుకోవచ్చు. మరి జాతీయ జెండా రంగుల్లో బట్టలు ధరించేటప్పుడు మరి జాగ్రతలు తీసుకోండి..

## వాట్సాప్ అకౌంట్ నుంచి మరిన్ని అకౌంట్లు

హైదరాబాద్, ఆగస్టు 14, :వాట్సాప్ ప్రస్తుతం మల్టీపుల్ అకౌంట్ లాగిన్ ఫీచర్‌పై పని చేస్తోంది. ఈ ఫీచర్ కింద మీరు ఒకే యాప్‌లో ఒకటి కంటే ఎక్కువ ఖాతాలను ఉపయోగించగలరు. ఒక అకౌంట్ నుంచి మరో అకౌంట్‌కు వెళ్లడానికి మీరు స్విచ్ చేసుకుంటే సరిపోతుంది. ఈ రకమైన ఫీచర్‌ను ఇప్పటికే ఇన్‌స్టాగ్రామ్‌లో మెటా అందించింది.మల్టీపుల్ అకౌంట్ లాగిన్ ఫీచర్ పరిచయంతో మీరు ఫోన్‌లో ప్యారలల్ స్పేస్, డ్యూయల్ యాప్స్ వంటి యాప్స్‌ను ఉంచాల్సిన అవసరం లేదు. ఈ అప్‌డేట్ గురించిన సమాచారాన్ని వాట్సాప్ డెవలప్‌మెంట్‌ను పరిశీలించే వెబ్‌సైట్ చిజీఎవబిజీతినిటనీ షేర్ చేసింది.ప్రస్తుతం ఈ ఫీచర్‌ను కొన్ని బీటా టెస్టర్ల కోసం విడుదల చేశారు. రాబోయే కాలంలో కంపెనీ దీన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురానుంది. మీరు కూడా ముందుగా వాట్సాప్‌కు సంబంధించిన అన్ని కొత్త ఫీచర్లను పొందాలనుకుంటే, దీని కోసం మీరు కంపెనీ బీటా ప్రోగ్రామ్ కోసం నమోదు చేసుకోవాలి.కొత్త అకౌంట్‌ను యాడ్ చేయడానికి మీరు సెట్టింగ్స్‌కు వెళ్లి క్యూఆర్ కోడ్ బటన్ పక్కన ఉన్న యారో సింబల్‌పై నొక్కాలి. అక్కడ నుంచి మీరు అకౌంట్‌ను యాడ్ చేయగలరు. అకౌంట్‌ను యాడ్ చేసిన తర్వాత మీరు దాని నుంచి లాగ్ అవుట్ అయ్యే వరకు ఆ అకౌంట్ కూడా మీ డివైస్‌లో లాగిన్ అయి ఉంటుంది. అంటే మీరు ఖాతాలను స్విచ్ చేసినప్పుడు మళ్లీ మళ్లీ లాగిన్ చేయవలసిన అవసరం ఉండదు.ఈ కొత్త ఫీచర్ ద్వారా వాట్సాప్ యూజర్లు వారి వ్యక్తిగత ఛాట్‌లు, వర్క్ ఛాట్‌లు, ఇతర ఛాట్‌లను ఒకే యాప్‌లో ఉంచుకోవడానికి సహాయపడుతుంది. కొత్త ఫీచర్ నోటిఫికేషన్లతో పాటు మీ ఛాటింగ్‌లను వేరుగా ఉంచుతుంది. దీని కారణంగా మీరు వివిధ డివైసెస్ లేదా ప్యారలల్ యాప్స్ వాడాల్సిన అవసరం లేదు. ఒకటి కంటే ఎక్కువ అకౌంట్స్ ఉపయోగిస్తున్న వారికి ఈ ఫీచర్ ఎంతగానో ఉపయోగపడనుంది.ఇది కాకుండా ప్రస్తుతం వాట్సాప్ డజన్ల కొద్దీ కొత్త ఫీచర్లపై పనిచేస్తోంది. కాలక్రమేణా యూజర్ ఎక్స్‌పీరియన్స్‌ను మరింత మెరుగుపరచడం కంపెనీ లక్ష్యం. త్వరలో కంపెనీ యూజర్‌నేమ్ ఫీచర్‌ని కూడా రోల్‌అవుట్ చేయగలదు. ఇది నంబర్ షేరింగ్‌ను ఎలిమినేట్ చేస్తుంది. దీని కారణంగా నంబర్ లేకుండా వాట్సాప్‌లో ఛాట్ చేసుకునే అవకాశం ఉంది.మరోవైపు ఆండ్రాయిడ్ అథారిటీ నివేదిక ప్రకారం ఒకే గూగుల్ అకౌంట్‌తో డివైస్‌లను ఒకదానితో ఒకటి కనెక్ట్ చేయడానికి సహాయపడే ఒక ఫీచర్‌పై టెక్ దిగ్గజం గూగుల్ పని చేస్తోంది. దీనికి సంబంధించి ఆండ్రాయిడ్ నిపుణుడు మిషాల్ రెహమాన్ కూడా ఎక్స్‌లో (ట్విట్టర్) ఒక పోస్ట్‌ను షేర్ చేశారు. గూగుల్ త్వరలో "కాల్ స్విచింగ్" వంటి ఫీచర్లను ప్రారంభించవచ్చని తెలిపారు.

## ప్రియుడ్ని కిడ్నాప్ చేసి...తాళి కట్టించుకున్న భార్య

చెన్నై, ఆగస్టు 14, :తమిళనాడులోని ఓ విచిత్ర ఘటన చేసుకుంది. తాను ప్రేమించిన వ్యక్తి కోసం పట్టుబట్టి.. అతడ్ని కిడ్నాప్ చేసి మరి ఓ యువతి తాళి కట్టించుకోవడం చర్చనీయాంశమైంది. ఇక్కడ మరో విషయం ఏంటంటే ఆ ప్రియుడికి మరో యువతితో వివాహం కూడా జరిగిపోయింది. అయినా కూడా ఆమె అతనే కావాలంటూ పట్టుబట్టి మరి ఇలా తాళి కట్టించుకోవడంతో ఒక్కసారిగా స్థానికులు ఆశ్చర్యపోయారు. అసలేం జరిగిందో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే.ఇక వివరాల్లోకి వెళ్తే చైన్నైలోని వేలవచ్చేరి అనే ప్రాంతనికి చెందిన పార్థిబన్ అనే వ్యక్తి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. అయితే ఇతనికి తన కాలేజీ రోజుల్లో చదువుకునేటప్పుడు సౌందర్య అనే యువతితో పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత పార్థిబన్ సౌందర్యను ఇష్టపడ్డాడు, ప్రేమించాడు. ఇందుకు ఆమె కూడా అంగీకరించింది. ఇక ఏముంది వీరిద్దరి ప్రేమ కథ అప్పుడే మొదలైపోయింది. సుమారు ఏడు సంవత్సరాల వరకు వీరి ప్రేమ కథ సాగింది. ఆ తర్వాత వీరిద్దరి మధ్య గొడవలు, మనస్పర్థలు వచ్చాయి. ఇక చివరికి వీరు విడిపోయారు. అయితే గత నెలలో పార్థిబన్‌కు ఐటీలో పనిచేస్తున్నటువంటి మరో యువతితో పెళ్లి జరిగింది. అతనికి వివాహం అయిన సంగతి సౌందర్యకు తెలిసింది. పార్థిబన్‌ను మర్చిపోలకపోతున్నానని.. అతడ్నే పెళ్లి చేసుకుంటానని.. తన తల్లి, బంధువులతో చెప్పింది. అయితే తన తల్లి, ఇతర బంధువులతో కలిసి పార్థిబన్‌ను కిడ్నాప్ చేయాలని ప్లాన్ వేశారు. యాథావిధిగా ఆఫీస్‌కు వెళ్లిన పార్థిబన్‌ను కారులో కిడ్నాప్ చేశారు. అతనికి తన చుట్టూ అసలు ఏం జరుగుతుందో అని తెలుసుకునేలోపే కాంచీపురంలోని ఆలయానికి తీసుకెళ్లారు. ఆ తర్వాత సౌందర్య మెడలో బలవంతంగా తాళి కట్టించారు. అయితే ఈ విషయం పార్థిబన్ భార్యకు తెలిసింది. దీంతో తన భర్తను కిడ్నాప్ చేశారని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించారు. వాటి ఆధారంగానే నిందితులను గుర్తించారు. పార్థిబన్ మాజీ ప్రియురాలైనటువంటి సౌందర్యను, అలాగే ఆమె బంధువులపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ప్రస్తుతం ఈ ఘటనపై విచారణ చేస్తున్నామని పేర్కొన్నారు.

## విద్యాబోధనలో అంతర్జాతీయ ప్రమాణాలు

(మొదటి పేజీ తరువాయి)

అందుబాటులో ఉన్న ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌ను వాడుకుని బోధన, సబ్జెక్టు పరిజ్ఞానాన్ని పెంచుకోవా లన్నారు. ఉన్న సబ్జెక్టులనూ మెరుగ్గా నేర్చుకోవడంలో ఎఐని ఎలా వినియోగించుకోవాలో పరిశీ లించాలని తెలిపారు. పాఠశాల విద్యలోనూ అంతర్జాతీయ ప్రమా ణాలతో మెరుగైన విద్యావిధానాలు ఉండాలన్నారు. దీనికోసం పరిశీలన, అధ్యయనం చేయాలని వివరించారు. విద్యార్థుల ప్రయోజ నాలు నెరవేర్చేలా ఉండాలని, టెన్త్ అయినా, ఇంటర్మీడియట్ అయినా సర్టిఫికెట్ తీసుకుంటే వాటికి ప్రపంచంలో ఎక్కడైనా విలువైనదిగా ఉండాలన్నదే లక్ష్యమని తెలిపారు. సాధారణ ఆలోచనలతో కాకుండా మెరుగైన ఆలోచనలతోనే విద్యార్థులకుఉజ్వల బవిష్యత్ అందించే ప్రక్రియ కొనసాగాలని సిఎం సూచించారు. విద్యార్థులు నేర్చుకున్నది జీవితంలో ప్రాక్టికల్‌గా ఉపయోగపడాలని, దానిని నిర్ధారించేలా ప్రశ్నాపత్రాలు ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌పై అధికారులు సిఎంకు వివరించారు.

## రైల్వేకోడూరు మండలంలో విజ్డమ్ స్కూలు విద్యార్థులచే వేడుకలు భారీ జాతీయ పతాకం ర్యాలీ



రైల్వేకోడూరుప్రజాపాలన ప్రతినిధి: : రైల్వేకోడూరు పట్టణంలో వుండే విజన్స్ (ఇంద్ర సూర్యలు విద్యార్థులచే ముందస్తు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించాలి. కార్యక్రమంలో 800 మంది విద్యార్థులు పాల్గొని 600 అడుగుల జాతీయ జెండాలతో ర్యాలి నిర్వహించి దేశభక్తిని చాటటారు. ఈ కార్స్బిక్రంలో విడ విజ్డమ్ స్కూలు కరెస్పాండెట్ Dr. T.ప్రదీప్ అడివిన డైరెక్టర్ మదన్, మరియు ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొని విజయవంతం చేసారు.

## హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌లో దోపిడీ దొంగల బీభత్సం..



ఉలవపాడు: ప్రజాపాలన ప్రతినిధి: నెల్లూరు జిల్లాలో దోపిడీ దొంగలు బీభత్సం సృష్టించారు. హైదరాబాద్ నుంచి చెన్నై వెళ్తున్న హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌లో చోరీకి పాల్పడ్డారు..ఆ తర్వాత హైదరాబాద్ నుంచి చెన్నై వెళ్తున్న చార్మినార్ ఎక్స్‌ప్రెస్‌లోనూ దోపిడీకి విఫలయత్నం చేశారు. అయితే చార్మినార్ ఎక్స్‌ప్రెస్‌లో పోలీసులు అప్రమత్తం కావడంతో దొంగలు పారిపోయారు. ఈ ఘటన ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లూరు జిల్లా ఉలవపాడు- తెట్టు రైల్వేస్టేషన్ల మధ్య ఈ ఘటన చోటుచేసుకుంది. హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌ను ఉలవపాడు పరిధిలోని సుబ్బరాయుడు సత్రం గేటు వద్ద ఆరుగురు దుండగులు నిలిపివేశారు. అనంతరం దొంగలు రైలులోని ఎస్-1, ఎస్-2, ఎస్-3 బోగీల్లోకి ప్రవేశించి మహిళల వద్ద ఉన్న సుమారు 30 తులాల బంగారాన్ని చోరీ చేశారు. అనంతరం తెట్టు సమీపంలో చార్మినార్ ఎక్స్‌ప్రెస్‌ను నిలిపి చోరీకి పాల్పడబోతుండగా.. రైలులోని పోలీసలు అప్రమత్తమై వారిని ఎదుర్కొన్నారు. దీంతో దొంగలు వారిపై రాళ్లు రువ్వి పారిపోయారు. ఆ తర్వాత రైలు ముందుకు కదిలింది. ప్రయాణికుల ఫిర్యాదు మేరకు ఒంగోలులో రైల్వే పోలీసులు తనిఖీలు చేపట్టారు..

## భారతీయ రక్త దాత సేవా పురస్కారం అందుకున్న కన్నా వెంకటేష్



గుంటూరు జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: పొన్నూరు లోని కిరాణా మర్చంట్ ఫంక్షన్ హాలులో పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లో నిస్వార్థంగా సమాజానికి సేవ లు అందిస్తున్న వారిని గుర్తుంచి వారికి అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సత్యసాయి జిల్లాకు ధర్మవరం చెందిన కు కన్నా వెంకటేష్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు శాలువతో సత్కరించి అవార్డు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య నేటి సమాజంలో రక్త ఆవశ్యకతను వివరించారు. రక్తదాతలను, స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవాలను కొనియాడారు. ఈ సందర్భంగా కన్నా వెంకటేష్ మాట్లాడుతూ,నేను చేస్తున్న సేవాకార్యక్రమాలను గుర్తించి అవార్డు ప్రధానం చేసిన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తిరుమలశెట్టి ఉమాశంకర్ ధన్యవాదాలు తెలిపారు. కన్నా వెంకటేష్ సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న సభ్యులకు, రక్త దాతలకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు.

## స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన పురం సంతోష్ కుమార్



ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ తెలుగు రాష్ట్రాల ప్రజలకు పార్టీ శ్రేణులకు,నాయకులకు, కార్యకర్తలకు,వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు, అనాధికారులకు నిరుద్యోగ యువతీ, యువకులకు, అన్నలకు,అక్కలకు, తమ్ముళ్లకు,చెల్లెలకు, అవ్వలకు, తాతలకు ,విద్యార్థిని విద్యార్థులకు డెబ్బై అరోవ భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థుల సెలెక్షన్ కమిటీ ఛైర్మెన్ మరియు తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచార కమిటీ ఛైర్మెన్ పురం సంతోష్ కుమార్.....

## కృష్ణాలో అరుదైన వజ్రం

విజయవాడ, ఆగస్టు 14, : ఓ వ్యక్తికి అరుదైన వజ్రం దొరకడంతో విషయం ఆనోటా ఈనోటా పాకడంతో చుట్టుపక్కల గ్రామాల వారు అక్కడికి వెళ్లి వజ్రాల వేట కొనసాగిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం గుడిమెట్లలో ఇది జరిగింది. అరుదైన వజ్రం దొరకడంతో భారీ సంఖ్యలో స్థానికులు అక్కడికి వెళ్లి వజ్రాల కోసం అన్వేషిస్తున్నారు. సత్తెనపల్లి సమీపంలోని బిగుబండ గ్రామానికి చెందిన ఓ కుటుంబం ఎన్టీఆర్ జిల్లా గుడిమెట్లలో వజ్రాల కోసం వేట సాగిస్తోంది. ఈ క్రమంలో ఓ వ్యక్తికి అరుదైన వజ్రం దొరికింది. వజ్రానికి 6 కోణాలు ఉండటం, ఇది షడ్ బుజి వజ్రం కావడం తో మంచి డిమాండ్ వచ్చింది. దీని విలువ అరకోటి ఉంటుందని భావిస్తున్నారు. దాదాపు రూ.50 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు షడ్ బుజి వజ్రం ధర ఉంటుందని అంచనా వేస్తున్నారు. వజ్రం దొరికిందని ఆనోటా ఈనోటా పాకడంతో స్థానికుల నుంచి విషయం తెలుసుకున్న వజ్రాల వ్యాపారులు ఆ కుటుంబాన్ని సంప్రదించారు. రూ.40 లక్షలు ఇస్తామని, తమకు ఆ అరుదైన వజ్రాన్ని విక్రయించాలని బేరసారాలు జరిపారని స్థానికంగా ప్రచారం జరుగుతోంది. ఆరు భుజాలు కలిగిన వజ్రానికి మరింత ధర వస్తుంది, మంచి ఆఫర్ కోసం వాళ్లు ఆశగా ఎదురుచూస్తున్నారు. గుడిమెట్లతో పాటు ఏపీలో కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో వజ్రాల కోసం నిరంతరం ఏదో చోట తవ్వుతూ ఉంటారని తెలుస్తోంది. ఓ వ్యక్తికి అరుదైన వజ్రం దొరికిందని తెలియడంతో గుడిమెట్లకు స్థానికులు క్యూ కట్టారు. లంచ్ బాక్సులతో సహా అక్కడ వాలిపోతున్నారు. కుటుంబాలు కుటుంబాలు గుడిమెట్లకు వచ్చి వజ్రాల కోసం ఉదయం నుంచి సాయంత్రం వరకు వేట కొనసాగిస్తున్నారు. గతంలో ఈ ప్రాంతం రాజుల పాలనలో ఉందని, కనుక వజ్రాలు దొరుకుతాయని స్థానికులు నమ్ముతున్నారు. రాత్రిళ్లు సైతం లైట్లు వేసుకుని మరీ భారీ గుంతలు తవ్వుతూ వజ్రాల కోసం వెతుకుతున్నారు. ఇటీవల ఒకేరోజు మూడు వజ్రాలు దొరికాయని ప్రచారం జరిగిన తరువాత గుడిమెట్లకు స్థానికులు క్యూ కడుతున్నారు. ఒక్క వజ్రం దొరికినా తమ కష్టాలు తొలగిపోతాయని వారు చెబుతున్నారు.

# టీడీపీ గూటికి యార్లగడ్డ...



విజయవాడ, ఆగస్టు 14, :గన్నవరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో విభేదాలు తారా స్థాయికి చేరాయి. దీంతో ఆ పార్టీని వీడేందుకు యార్లగడ్డ వెంకటరావు రెడీ అయ్యారని సన్నిహితులు చెబుతున్నారు. పార్టీ వర్గాల్లో కూడా ఎప్పటి నుంచి ప్రచారం జరుగుతోంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గన్నవరం నియోజకవర్గంలో ఇప్పటికే తారా స్థాయికి విభేదాలు చేరాయి. తెలుగు దేశం పార్టీ నుంచి గెలుపొందిన వల్లభనేని వంశీ మోహన్ ఎన్నికల తరువాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి జై కొట్టారు. జగన్ వెంట నడవాలని నిర్ణయించుకున్నారు. అప్పటి నుంచి గన్నవరం వైఎస్ఆర్‌సీపీలో రాజకీయ రగడ రాజుకుంది. వంశీ రాకను ఆయనపై పోటీ చేసి ఓడిపోయిన నేతలు వ్యతిరేకించారు. ఈ వ్యవహారం ముఖ్యమంత్రి జగన్ వద్ద కూడా పంచాయితీ నడిచింది. అయినా వివాదానికి తెర పడలేదు. అధినాయకత్వం కూడా వంశీకి వ్యతిరేకంగా గళం వినిపిస్తున్న నాయకులను లైట్ తీసుకున్నారు. అధినాయకత్వం వంశీని వెనకేసుకొస్తున్నందున ఆయన్ని వ్యతిరేకించిన యార్లగడ్డ వెంకటరావు తెలుగు దేశం పార్టీలో చేరేందుకు ప్రయత్నాలు చేసుకుంటున్నారని టాక్ నడుస్తోంది. నారా లోకేష్ యువ గళం పాదయాత్రలో పాల్గొన టీడీపీ కండువా కప్పుకోవాలని చూస్తున్నారట. గన్నవరం నియోజకవర్గంలోకి త్వరలోనే యువగళం పాదయాత్ర ఎంట్రీ ఇస్తుంది. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకటరావు సైకిల్ ఎక్కి గెలుపు జెండా ఎగరేయాలని చూస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గన్నవరం నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతల మధ్య విభేదాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. బహిరంగంగానే వల్లభనేని వంశీ, యార్లగడ్డ వెంకటరావు చేతులు కలిపి కలసి పని చేయాలని జగన్ నచ్చ చెప్పారు. అయినా యార్లగడ్డ వెంకటరావు, వంశీతో కలసి పని చేసేందుకు ససేమిరా అన్నారు. నియోజకవర్గంలో ఉన్న డాక్టర్ దుట్టా రామచంద్రరావుతో కలసి వంశీకి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. ఇవన్నీ పట్టించుకోకుండా ముఖ్యమంత్రి జగన్ వచ్చే ఎన్నికల్లో వల్లభనేని వంశీకి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరవున సీటు ఇచ్చేందుకు అంగీకరించారు. దీనిపై బహిరంగంగానే దుట్టా, యార్ల అసహనం వ్యక్తం చేశారు. అయినా ఈ ఇద్దరు నేతలను కూడా వైఎన్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టించుకోలేదు. 2019ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున యార్లగడ్డ వెంకటరావు తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా ఉన్న వంశీకి వ్యతిరేకంగా పోటీ చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హవా గట్టిగానే వీచినప్పటికి తెలుగు దేశం పార్టీ తరపున వల్లభనేని వంశీనే శాసన సభ్యుడిగా గెలుపొందారు. తెలుగు దేశం తరపున వల్లభనేని వంశీ 990 ఓట్ల మెజార్టీతో, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకటరావుపై గెలుపొందారు. దీంతో ఇప్పుడు అదే అంశంపై యార్లగడ్డ వెంకటరావు దూకుడుగా ఉన్నారని అంటున్నారు. గన్నవరం లో వంశీకి ఎదురు గాలి ఉందని, గత ఎన్నికల్లో వంశీ కేవలం 990ఓట్ల మెజార్టీతో గెలుపొందారు కాబట్టి, ఈ సారి ఎన్నికల్లో వంశీని ఓడించటం పెద్ద కష్టం కాదని వెంకటరావు వర్గం భావిస్తున్నట్లుగా చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటంతో పాటుగా, గుడివాడ, గన్నవరం నియోజకవర్గాలపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. దీంతో ఇప్పుడు గన్నవరం నియోజకవర్గంలో శాసన సభ్యుడు వల్లభనేని వంశీని ఓడించటమే ప్రధాన టార్గెట్‌గా ప్రతిపక్షాలు సిద్దమయ్యాయి. ఇప్పుడు యార్లగడ్డ కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగు దేశానికి చేరువ కావటంతో, రాజకీయం మరింత వేడెక్కింది. అధికార పక్షం సపోర్ట్ వంశీకే ఉన్నందున వచ్చే ఎన్నికల్లో గన్న'వరం" ఎవరికి అన్నదాని పై సర్వత్రా ఉత్కంఠత నెలకొంది

# కడపలో బిగ్ ఫైట్..!

కడప, ఆగస్టు 14, : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన సొంత నియోజకవర్గంలోని ఇడుపులపాయ గ్రామ పంచాయతీ ఉప ఎన్నికలు అధికార వైసీపీకి, ప్రతి పక్ష తెలుగుదేశం పార్టీకి మధ్య వివాదం రేపుతున్నాయి. ఇడుపులపాయలో పోటీ పెట్టి వైసీపీని ఎంతోకొంత అక్కడ డ్యామేజ్ చేసి రాజకీయంగా వాడుకోవాలన్న ప్రణాళిక తో తెలుగుదేశం ప్రయత్నిస్తుండగా, తెలుగుదేశం పార్టీ ఆ వైపే చూడకూడదని వైసీపీ దృష్టి పెట్టింది. ఇప్పటికే పులివెందుల నుంచి రెండు సార్లు ఎమ్మెల్సీగా దేశం అభ్యర్థులు గెలవడంతో దాన్ని వైనాట్ పులివెందుల అన్నట్టుగా తెలుగుదేశం రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారానికి వాడుకొంటోంది. ఇప్పుడు వైఎస్ కుటుంబం అంటే ఇడుపులపాయ, ఇడుపులపాయ అంటే వైఎస్ కుటుంబంగా ఉన్న ఇక్కడ తెలుగుదేశం పోటీకి దిగితే గెలుపోటములు పక్కన పెడితే ఇడుపుల పాయలోనే వైసీపీకి దేశం ఎదురొడ్డినట్ల అవుతుంది. ఈ ప్రచారం కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఆసక్తికరంగా మారుతుంది. ఈనేపథ్యంలో అక్కడి పంచాయితీ ఉప ఎన్నిక ఈ రెండు పార్టీల మధ్య వివాదాస్పదంగా మారింది. ఇడుపుల పాయలో పంచాయితీ ఉప ఎన్నికలను ఎదుర్కొనే ధైర్యం లేక అడ్డదారులు వెతుకుతున్నారని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి విమర్శించారు.. ఉప ఎన్నికల్లో పోటీ చేస్తున్న తమ పార్టీ అభ్యర్థికి ఇంటి పన్ను చెల్లింపు, కుల ధ్రువీకరణ పత్రాలు అధికారులు ఇవ్వకుండా తప్పించుకుని తిరుగుతున్నారన్నారు. తమ అభ్యర్థి నామినేషన్‌ను పరిశీలనలోనే తిరస్కరించాలని చూస్తే ఇంతకంటే దౌర్భాగ్య పరిస్థితి జగన్‌కు వుండదన్నారు. ఇడుపులపాయ సర్పంచ్ ఎన్నికల్లో టీడీపీ గెలుస్తుందన్న భయంతోనే నామినేషన్‌ను తిరస్కరించేందుకు వైసీపీ నేతలు పన్నాగం పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. వేంపల్లె ఎంపీడీవో మల్లికార్జునరెడ్డి తమ అభ్యర్థికి ధ్రువపత్రాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరూతు శుక్రవారం బీటెక్ రవి జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ అధికారి సుధాకర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. తెలుగుదేశం పార్టీ చిత్తశుద్ధితో నామినేషన్ వేయాలే కానీ, అధికారులు, వైసీపీ నాయకులపై ఆరోపణ చేయడం ఏంటని వేంపల్లి జెడ్పిటిసి, వైసిపి నేత రవి కుమార్ రెడ్డి విమర్శించారు. పులివెందల తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి బీటెక్ రవి అధికారులపై ఆరోపణ చేయడం సిగ్గుచేటు అన్నారు. నామినేషన్లో సరైన సమాచారం లేకపోవడంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాన్ని తిరస్కరించారని చెప్పారు. వైసీపీ సర్పంచ్ అభ్యర్థిగా బలపరిచిన తుమ్మలూరు నాగమ్మ, వార్డ్ మెంబర్‌గా బలపరిచిన కోలా శ్రీరాములు నామినేషన్లను అధికారులు ఆమోదించాలని కోరారు.

# కాసులు కురిపిస్తున్న కురులు

తిరుమల, ఆగస్ట 14, :ఆపదమొక్కుల స్వామి శ్రీ వెంకటేశ్వరుడి కి తలనీలాలు సమర్పించడం భక్తుల మొక్కులో ఒక భాగం. కోరుకున్న మొక్కులు తీరగానే తలనీలాలు సమర్పించి శ్రీవారిని దర్శించుకునే భక్తుల సంఖ్య తిరుమల కొండలు అంతకంతకు పెరుగుతూనే ఉంది. రోజు తిరుమల శ్రీవారిని దర్శించుకునే భక్తుల్లో చాలామంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కు తీర్చుకుంటుండంతో వెంకన్న ఆదాయం అంతకంతకు పెరుగుతోంది. తిరుమలలో భక్తులు తలనీలాలు సమర్పించేందుకు టీటీడీ కళ్యాణకట్ట తో పాటు చాలా ప్రాంతాలను ఏర్పాటు చేసింది. ఇలా గుండు కొట్టి గోవిందుడి మొక్కు తీర్చుతున్న భక్తుడి ఆదాయం ఏటా టీటీడీ కి రూ. 120 కోట్లకు పైగానే ఉంటుంది. ఇలా గత ఐదారేళ్లుగా టీటీడీకి తలనీలాల ఆదాయం అంతకంతకు పెరిగి ఈ ఏడాది మరో రికార్డు ను నమోదు చేయబోతోంది. ఇప్పటిదాకా ఏటా రూ.120 కోట్లు వస్తోందని టీటీడీ లెక్కలు చెబుతుండగా ఈ ఏడాది రూ. 150 కోట్లుకు పైనే ఉండబోతోంది. ప్రతి ఏడాది నాలుగు సార్లు ఈ ఆక్షన్ నిర్వహిస్తున్న టీటీడీ తలనీలాలను గ్రేడులు వారీగా విభజించి ఈ ఆక్షన్ నిర్వహిస్తోంది. 5 గ్రేడులుగా విభజించి తలనీలాలను వేలం వేస్తున్న టీటీడీ మొదటి మూడు గ్రేడ్ లలో డ్రై, బ్లాక్ హెయిర్ ను వేరుచేసి రెండు రకాలుగా విభజిస్తుంది. తిరుపతిలోని టిటిడి మార్కెటింగ్ గౌడన్ లో భక్తుల తలనీలాల గ్రేడింగ్ ప్రక్రియ చేపడుతున్న టీటీడీ తిరుమల నుంచి ఒక రోజుకు 1400 కేజీల తలనీలాలను సేకరిస్తోంది. తిరుమలలోని టీటీడీ కళ్యాణ కట్ట, గెస్ట్ హౌస్ లో తలనీలాలు సమర్పించేందుకు ఏర్పాట్లు చేసిన టిటిడి తలనీలాలు సేకరణలో పలు జాగ్రత్తలు కూడా పాటిస్తోంది. మొక్కులో భాగంగా భక్తులు సమర్పించే తలనీలాలు రోజూ తడిగా ఉండే 1400 కేజీలు కాగా తలనీలాలు డ్రై అయ్యాక ఒకమెట్రిక్ టన్ను వరకు టిటిడి గోడౌన్ కు చేరుతుంది. కరోనా తర్వాత శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగినట్లుగానే తలనీలాల ఆదాయం టీటీడీ కి విపరీతంగా పెరిగింది. ఐదారేళ్ళుగా ఏటా రూ. 120 కోట్లకు పైగా టిటిడి కి ఆదాయం వస్తుండగా 2022-23 ఆర్థిక సంవత్సరానికి రూ.120



కోట్లు ఆలయం టిటిడి కి వచ్చింది. ఇక 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను ఇప్పటివరకు రెండుసార్లు ఈ ఆక్షన్ నిర్వహించిన టీటీడీ ఇప్పటివరకు దాదాపు రూ.105 కోట్ల మేర ఆదాయం పొందింది. మరో రెండు సార్లు ఈ ఆక్షన్ నిర్వహించేందుకు టీటీడీ సిద్ధమవుతుండగా ఈ ఆర్థిక సంవత్సరం ఆదాయం ఏకంగా రూ. 150 కోట్లకు పైగా ఉంటుందని టీటీడీ అంచనా వేస్తోంది. దీంతో భక్తులు సమర్పించే కురులు శ్రీవారి హుండీ ఆదాయానికి కాసులను కురిపిస్తోంది.

# ఏపీలో మాటల మంటలు

### వార్నింగ్ లు ఇస్తున్ననేతలు

విశాఖపట్టణం, ఆగస్టు 14, :ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు రోజురోజుకు హీటెక్కుతున్నాయి. అధికార పార్టీ వైసీపీ వర్సెస్ ప్రతిపక్ష పార్టీలు జనసేన, టీడీపీ మాటల తూటాలతో దూసుకెళు_న్నాయి. ఒకటంటే.. రెండంటాం.. అంటూ పవన్ కల్యాణ్ టార్గెట్‌గా వైఎస్ఆర్‌సీపీ మండిపడుతోంది. రుషికొండ నిర్మాణాలతో మొదలైన రగడ కాస్త.. చినికి చినికి గాలి వానలా మారింది. ఈ క్రమంలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు మరింత ఆజ్యం పోశాయి. వాలంటీర్లను దండుపాళ్యం బ్యాచ్‌తో పోల్చిన పవన్ కల్యాణ్‌పై అధికారపార్టీ వైసీపీ కౌంటర్ ఎటాక్ చేస్తూ వస్తోంది. నిన్నటి వ్యాఖ్యల మంటలు చల్లారకముందే.. తాజాగా వైసీపీ మంత్రలు పవన్ పై మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. మినిస్టర్స్.. అంబటి రాంబాబు, రోజా, కారుమూరి తాజాగా పలు వ్యాఖ్యలు చేశారు. విశాఖ బ్రాండ్‌ను నాశనం చేసేలా పవన్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు మంత్రి రోజా. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదంటూ వార్నింగ్ ఇచ్చారు అంబటి. పవన్ ఇలాగే మాట్లాడితే ప్రజలే ఛీకొడతారన్నారు మరో మంత్రి కారుమూరి. విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ అయితే.. పవన్‌పై పర్సనల్ ఎటాక్‌కి దిగారు. దీంతో ఏపీ రాజకీయాలు మరింత హీటెక్కాయి. పవన్ కల్యాణ్ పై మంత్రులు ఏమన్నారో ఒకసారి చూద్దాం..ఏపీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ.. పవన్‌కళ్యాణ్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. చంద్రబాబు,పవన్‌కళ్యాణ్ చాలా అసహనంతో ఉన్నారు. పవన్ చంద్రబాబుతో కలిసి హింసను రెచ్చగొడుతున్నారని అన్నారు. ఇద్దరు అసహనంతో సీఎం జగన్‌పై విమర్శలు చేస్తున్నారు మండిపడ్డారు. చంద్రబాబును సీఎం చేయడమే పవన్ లక్ష్యమన్నారు. పవన్‌కళ్యాణ్ జనసేన కార్యకర్తలను నిండా ముంచుతారని హెచ్చరించారు. సీఎం జగన్‌పై పవన్ అర్థం లేని విమర్శలు చేస్తున్నారని.. ప్రాజెక్టల పేరుతో గతంలో టీడీపీ దోపిడీకి పాల్పడిందని ఆగ్రహం వ్యక్తంచేశారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
మంగళవారం 15, ఆగష్టు 2023

# పౌష్టికాహార లోపంతో ఆరోగ్య భారతం...

2013 నుండి భారతదేశం యొక్క జీడీపీలో 50% పెరుగుదల ఉన్నప్పటికీ, ప్రపంచంలోని పోషకాహార లోపం ఉన్న పిల్లలలో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ మంది భారతదేశంలో నివసిస్తున్నారు. వీరిలో మూడేళ్లలోపు పిల్లల్లో సగం మంది తక్కువ బరువుతో ఉన్నారు. భారతదేశంలో పోషకాహార లోపానికి ప్రధాన కారణాలలో ఆర్థిక అసమానత ఒకటి. జనాభాలోని కొన్ని ప్రాంతాల తక్కువ ఆర్థిక స్థితి కారణంగా, వారి ఆహారం తరచుగా నాణ్యత పరిమాణం రెండింటిలోనూ ఉండదు. పోషకాహార లోపం ఉన్న స్త్రీలకు ఆరోగ్యకరమైన పిల్లలు పుట్టే అవకాశం తక్కువ. పోషకాహార లోపం వ్యక్తులు సమాజానికి దీర్ఘకాలిక నష్టాన్ని కలిగిస్తుంది. మంచి ఆహారం తీసుకునే వారి తోటి వారితో పోలిస్తే, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులు న్యుమోనియా క్షయ వంటి అంటు వ్యాధులను కలిగి ఉంటారు, ఇది అధిక మరణాల రేటుకు దారితీస్తుంది. అంతేకాకుండా, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులు పనిలో తక్కువ ఉత్పాదకతను కలిగి ఉంటారు. తక్కువ ఉత్పాదకత వారికి తక్కువ వేతనాన్ని అందించడమే కాకుండా, వారిని పోషకాహార లోపం అనే విష వలయంలో బంధిస్తుంది, కానీ సమాజానికి అసమర్థతను తెస్తుంది, ముఖ్యంగా ఆర్థిక ఉత్పత్తికి శ్రమ ప్రధాన ఇన్‌పుట్ కారకంగా ఉన్న భారతదేశంలో మరోవైపు, అధిక పోషకాహారం కూడా తీవ్రమైన పరిణామాలను కలిగి ఉంటుంది. భారతదేశంలో 2021లో జాతీయ స్థూలకాయం రేట్లు స్త్రీలలో 15% పురుషులలో 19%గా ఉన్నాయి, కొన్ని పట్టణ ప్రాంతాలలో 40% కంటే ఎక్కువగా ఉన్నాయి. 2019 మరియు 2021 మధ్య నిర్వహించిన ఎన్ఎఫ్‌హెచ్ ఎస్ యొక్క ఐదవ రౌండ్ ప్రకారం, 15–49 సంవత్సరాల వయస్సు గల స్త్రీలలో 6.4 శాతం పురుషులు 4.0 శాతం ఊబకాయంతో ఉన్నారు. అదే వయస్సులో 17.6 శాతం స్త్రీలు మరియు 18.9 శాతం పురుషులు అధిక బరువు కలిగి ఉన్నారు, కానీ ఊబకాయం కాదు. ఊబకాయం హృదయ సంబంధ వ్యాధులు, మధుమేహం, క్యాన్సర్లు దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు వంటి అనేక నాన్-కమ్యూనికేబుల్ వ్యాధులకు కారణమవుతుంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు ముగ్గురిలో ఒకరికి పోషకాహార లోపం ఉందని అంచనా వేయబడింది: వృధా, పొట్ట తగ్గడం, విటమిన్ లేదా ఖనిజాల లోపం, అధిక బరువు, ఊబకాయం లేదా ఆహార సంబంధిత నాన్‌కమ్యూనికేబుల్ వ్యాధులు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో పోషకాహార లోపం సర్వసాధారణం . గ్రామీణ ప్రాంతాలలో కంటే పట్టణ మురికివాడలలో స్టుంటింగ్ ఎక్కువగా ఉంది. పోషకాహార లోపంపై అధ్యయనాలు జనాభాను శిశువులు, ఐదేళ్లలోపు పిల్లలు, పిల్లలు, కౌమారదశలు, గర్భిణీ స్త్రీలు, పెద్దలు మరియు వృద్ధ జనాభాతో సహా వివిధ సమూహాలుగా వర్గీకరించారు. వివిధ అధ్యయనాలలో వివిధ వృద్ధి సూచనలను ఉపయోగించడం వలన వివిధ అధ్యయనాలలో నివేదించబడిన పోషకాహార లోపం ప్రాబల్యంలో వ్యత్యాసాలకు దారి తీస్తుంది. అధ్యయనాలలో ఉపయోగించిన కొన్ని వృద్ధి సూచనలలో నేషనల్ సెంటర్ ఫర్ హెల్త్ స్టాటిస్టిక్స్ గ్రోత్ చార్ట్‌లు, ప్రపంచ ఆరోగ్య సంస్థ రిఫరెన్స్ , సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ గ్రోత్ చార్ట్‌లు, నేషనల్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఎగ్జామినేషన్ సర్వే, ఊబకాయం టాస్క్ ఫోర్స్ ప్రమాణాలు ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ గ్రోత్ చార్ట్‌లు. ఒక జీవికి చాలా తక్కువ లేదా ఎక్కువ పోషకాలు లభించినప్పుడు పోషకాహార లోపం ఏర్పడుతుంది , ఫలితంగా ఆరోగ్య సమస్యలు వస్తాయి. ప్రత్యేకంగా, ఇది " శక్తి , ప్రొటీన్ మరియు ఇతర పోషకాల లోపం , అదనపు లేదా అసమతుల్యత ", ఇది శరీరం యొక్క కణజాలం మరియు రూపాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. పోషకాహార లోపం సరైన మొత్తంలో పోషకాహారాన్ని అందుకోవడం లేదు. ఆర్థిక స్థోమత లేక సరిపడా పోషకాహారం అందుబాటులో లేని ప్రొవైడర్ల కారణంగా ఐదేళ్లలోపు పిల్లల్లో పోషకాహార లోపం పెరుగుతోంది. పోషకాహార లోపం అనేది పోషకాహార లోపం మరియు పోషకాహార లోపం వంటి వ్యాధుల యొక్క ఒక వర్గం . పోషకాహార లోపం అనేది పోషకాల కొరత, దీని ఫలితంగా ఎదుగుదల కుంటుపడుతుంది , వృధా అవుతుంది , మరియు తక్కువ బరువు ఉంటుంది . పోషకాల మిగులు అధిక పోషణకు కారణమవుతుంది, దీని ఫలితంగా ఊబకాయం వస్తుంది . కొన్ని అభివృద్ధి చెందుతున్న దేశాలలో , స్థూలకాయం రూపంలో అధిక పోషకాహారం పోషకాహార లోపం వలె అదే సమాజంలో కనిపించడం ప్రారంభించింది. చాలా క్లినికల్ అధ్యయనాలు పోషకాహార లోపాన్ని సూచించడానికి 'పౌష్టికాహార లోపం' అనే పదాన్ని ఉపయోగిస్తాయి. అయినప్పటికీ, 'పౌష్టికాహార లోపం'కి బదులుగా 'పౌష్టికాహార లోపం'ని ఉపయోగించడం వలన పోషకాహార లోపం మరియు పోషకాహార లోపం మధ్య తేడాను గుర్తించడం అసాధ్యం, ఇది పోషకాహారలోపం యొక్క తక్కువ గుర్తింపు రూపం. తదనుగుణంగా, లాన్సెట్ కమిషన్ 2019 నివేదిక పోషకాహార లోపం యొక్క నిర్వచనాన్ని "ఊబకాయం, పోషకాహార లోపం మరియు ఇతర ఆహార ప్రమాదాలతో సహా దాని అన్ని రూపాలను" చేర్చడానికి విస్తరించాలని సూచించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ మరియు లాన్సెట్ కమీషన్ "పౌష్టికాహార లోపం యొక్క రెట్టింపు భారం" అని కూడా గుర్తించింది, ఇది "పౌష్టికాహార లోపం (అధిక బరువు మరియు ఊబకాయం)తో పాటుగా పోషకాహార లోపం (ఎదుగుదల మరియు వృధా తగ్గడం) యొక్క సహజీవనం నుండి సంభవిస్తుంది. ఒకటి లేదా అంతకంటే ఎక్కువ పోషక పదార్ధాలు లోపించిన ఆహారం తీసుకోవడాన్ని పోషకాహార లోపం అంటారు. దీనికి ఉపవాసాలు చేయడం, అనారోగ్య పరిస్థితులు, పేదరికం, మూఢ నమ్మకాలు, అవగాహనా రాహిత్యం, సాంఘిక, ఆర్థిక కారణాలు, అపరిశుభ్రత ముఖ్యమైన కారణాలు. దీర్ఘకాలంగా పోషకాహారం లోపిస్తే పెరుగుతున్న పిల్లల్లో ఫలితాలు తీవ్రంగా ఉంటాయి. వీరిలో జీవక్రియా రేటు అధికంగా ఉండి తగినంత కార్బోహైడ్రేట్లు, కొవ్వులు నిల్వ ఉండవు. కాబట్టి కొద్దికాలంలోనే ఈ నిల్వలు కరిగిపోయి పిల్లలు తమ శరీర ద్రవ్య పదార్ధాన్ని కోల్పోతారు. దీనివలన వ్యాధి నిరోధక శక్తి తగ్గి అనారోగ్యానికి గురవుతారు. కాలరీ పోషకాహార లోపం శక్తి జనకాలైన కార్బోహైట్రేట్లు, కొవ్వులు తగిన మోతాదులో తీసుకోని పిల్లల్లో కనిపిస్తుంది. దీనిని శక్తి పోషకాహార లోపం అని కూడా అంటారు. ప్రోటీన్ పోషకాహార లోపం – ప్రోటీన్లు, అమైనో ఆమ్లాలు తక్కువగా ఉన్న ఆహారం తీసుకునే పిల్లల్లో ఈ లోపం కనిపిస్తుంది. ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉన్న ఆహారం తీసుకున్నవారిలో ఇది కనిపిస్తుంది.

# భారత దేశ స్వాతంత్ర్యానికి 76 ఏళ్ళు

**స్వతంత్ర భారతం 75 ఏళ్లు పూర్తి చేసుకుని 76వ ఏట అడుగు పెడుతోంది**

**మణిపూర్ లో మంటలు, మానవ మృగాల చేతిలో బలైపోతున్న మహిళలు**

**అజ్ఞానపు ఆధిపత్యం , పాలకుల అసమర్థత సిగ్గుతో తల వంచుకుంటున్న మానవత్వం**

**స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు చెసుకుందామా, అర్థం లేని ఆధిపత్యానికి గులాం గిరీ చేద్దామా**

**(అర్థ శతాబ్దపు అజ్ఞానాన్ని స్వతంత్రమందామా..! సర్వోత్సవాలు చేద్దామా ..? ఆత్మ వినాశపు అరాచకాన్ని స్వరాజ్య మందామా..! దానికి సలాము చేద్దామా..? నిత్యం కొట్టుకు చచ్చే జనాల్ది స్వేచ్ఛనుకుందామా..? దాన్ని స్వతంత్రం అందామా..! అంటూ సీని కవి సిరివెన్నెల ప్రశ్నించాడు. పాలకుల అసమర్థత, అధికారుల ధన దాహం వెరసి పరిష్కారం అయ్యే సమస్యలు జటిలం చేసి పాలకులు ఓట్ల రాజకీయం చేస్తుంటే స్వతంత్ర భారతానవకి సిగ్గుతో తలవంచుకుంటుంది. ఒక దిక్కు టెక్నాలజీ విస్తరించుకుంటూ ప్రపంచ దేశాల్లో మన ఉనికిని కాపాడుకుంటూ విజయాలు సాధిస్తుంటే ..!మణిపూర్ మహిళ లను నగ్నంగా ఊరేగించి ,ఆపై అత్యాచారం చేసి పైశాచిక ఆనందంతో కూడిన విజయాన్ని పొందుతున్నారు. ఈ 76 ఏళ్ల స్వతంత్ర భారత వేడుకలు జరుపుకుంటున్న నేపథ్యంలో సగటు భారతీయుడు సంబర పడాలా..? కులాల కోసం గుంపులు కడుతూ జనాలను పోగేసుకుని మతాల చిచ్చులు రేపు తుంటే ... యువత ఆవేశాలకు లోనై విశక్షణ కోల్పోయి సాటి మనిషిని చంపుకుంటూ మృగంలా మారిపోతున్నాడు. ఈ చిగ్గు లేని సమాజాన్ని సృష్టించిన వాడిని నిగ్గదీసి అడిగే ధైర్యం చేసేది ఎవరు. )**



"ప్రపంచం అంతా నిద్రిస్తున్న వేళ .. అర్ధరాత్రి భారత్ కొత్త జీవితం, స్వేచ్ఛల కోసం మేలుకుంది..! " అని 76 ఏళ్ల క్రితం భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిన క్షణాన జవహర్‌లాల్ నెహ్రూ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆ మాటల వెనుక ఎంతో అర్థం ఉంది. స్వాతంత్రం వస్తేనే సమస్యలు పరిష్కారం కావు. అప్పట్నుంచే అసలు సమరం ప్రారంభమవుతుంది. దేశానికి ప్రజలందరూ కలిసి ఓ దశ.. దిశ తీసుకురావాల్సిన అవసరం అప్పుడు ఉంది. అప్పట్నుంచి ఇప్పటికి 75ఏళ్లు పూర్తయ్యాయి. 76వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఇన్నేళ్ల కాలంలో భారత్ ఏం సాధించింది..? ప్రపంచంతో పోటీ పడి ఎంత ముందుకెళ్లాం..?

**వెనక్కి తిరిగి చూసుకుంటే గర్వపడే విజయాలు.!**

రెండు శతాబ్దాల బానిసత్వం.. త్యాగధనుల పోరు ఫలితం.. స్వేచ్ఛా గీతికతో మువ్వన్నెల స్వాతంత్ర్య భారతం. రెండు వందల సంవత్సరాలు భారత్‌ను తమ కబంధ హస్తాల్లో బిగించిన ఆంగ్ల పాలకుల్ని తరిమేయడానికి చిన్నాపెద్దా తేడా లేకుండా ప్రతి పౌరుడూ ఓ యోధుడయ్యాడు. స్వాతంత్ర్య సంగ్రామంలో సామాన్యుడు సైతం దేశం కోసం సర్వం త్యాగం చేశాడు. జెండా పట్టుకుని భరతమాత దాస్య శృంఖలాలు తెంచేందుకు వజ్రాయుధమే అయ్యాడు. అలా అందరి రక్తం, కష్టం, త్యాగం సమ్మిళితంగా మన చేతికందిన స్వాతంత్ర్యానికి 76వ ఏడు వచ్చింది. 75ఏళ్ల కిందటి ప్రజల జీవన ప్రమాణాలతో పోలిస్తే ఇప్పుడు దేశం ఎంతో పురోగమించింది. ఓ పాతికేళ్ల ఏళ్ల క్రితం వరకూ సగం జనాభాకు కరెంట్ అంటే తెలియదు. ఇంటర్నెట్ అనే పదం కూడా తెలియదు. ఇక రోడ్లు , మంచినీరు , గ్యాస్ వంటి సౌకర్యాల గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. అలాంటి పరిస్థితుల్ని ... ప్రస్తుత అధిగమించాం. ఇక విద్య, వైద్య సౌకర్యాలు ఎంతో మెరుగుపడ్డాయి. అందరికీ సరిపడా అందుతున్నాయా అంటే.. సంతృప్తికరం అని చెప్పలేం కానీ.., నిన్నటి కంటే ఈ రోజు మెరుగు అని మాత్రం చెప్పగలిగే స్థితిలో భారత్ ఉంది.

**ఇవ్వటికీ అభివృద్ధి చెందుతున్న దేశమే. .!**

స్వాతంత్ర్యం వచ్చిన 76ఏళ్లకు కూడా భారత్‌ను అభివృద్ధి చెందుతున్న దేశంగానే చెబుతున్నారు. దేశ జనాభాలో ఇప్పటికీ సగం మందికిపైగా పేదరికంలోనే ఉన్నారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా పేరొందిన భారత్‌లో ఇంతమంది పేదలు ఉండటం ఖచ్చితంగా వైఫల్యమే. ధనవంతులు మరింత ధనవంతులవుతున్నారు. కానీ పేదలు మాత్రం పైకి రావడం లేదు. పేదరికం తగ్గిపోయిందని ప్రభుత్వం లెక్కలు చెబుతూ ఉండవచ్చు. కానీ ప్రభుత్వం నిర్దేశించుకున్న మొత్తం కన్నా ఒక్క పైసా సంపాదించుకున్నా వాళ్లు పేదలు కాదనడం... మనల్ని మనం మోసం చేసుకోవడమే. దేశంలో విద్య, వైద్యం అందని వారంతా పేదలుగానే భావించాల్సి ఉంటుంది. కేవలం రేషన్ కార్డు ఉన్న వారే పేదవాళ్లు.. మిగతా వాళ్లెవరూ కాదనడం ఎంత మూర?త్వమో.. ప్రభుత్వాలు కూడా అర్థం చేసుకున్న రోజునే నిజమైన పేదరిక నిర్మూలనకు బీజాలు పడతాయి.

**మణిపూర్ లో మంటలు మానవత్వం తలదించుకుంది.**

శతాబ్దానికి మూడు వంతులు గడిచిపోయింది. టెక్నికల్‌గా మనం ఎక్కడకో పోయాం. చంద్రుడ్ని అదుకుంటున్నాం. ఆకాశానికి నిచ్చెనలేస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా భారతీయులు వైద్య రంగంలో సంచలనాలు సృష్టిస్తున్నారు. టెక్నాలజీ రంగంలో భారతీయులే గ్రేట్ అన్న పేరు తెచ్చుకుంటున్నారు. కానీ.. అదే సమయంలో కాస్త వెనక్కి తిరిగి చూస్తే .. మణిపూర్ లో మంటలు రేగుతున్నాయి. మానవత్వం తలదించుకుంది. ఆధిపత్య కులాల పోరుతో మహిళలను నగ్నంగా ఊరేగిస్తూ సామూహిక మానభంగాలు చేస్తూన్నారు. సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉన్న వర్గాలు సైతం తమకూ రిజర్వేషన్లు కావాలని డిమాండు చేస్తున్న పరిస్థితి నెలకొంది.

**ప్రజాస్వామ్యం బలంగా ఉండాలంటే... వ్యవస్థలన్నీ సక్రమంగా పని చేయాలి.**

భారతదేశం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం. అయితే ఆ ప్రజాస్వామ్య పునాదులు ఈ 76 ఏళ్లలో బలపడ్డాయా... బలహీనపడ్డాయా అని విశ్లేషించుకుంటే.. రెండోదే నిజం అని అంగీకరించక తప్పని పరిస్థితి. ప్రజాస్వామ్యం బలంగా ఉండాలంటే... వ్యవస్థలన్నీ సక్రమంగా పని చేయాలి. కానీ దేశంలో ప్రతి వ్యవస్థ సవాళ్లను ఎదుర్కొంటూనే ఉంది. న్యాయవ్యవస్థ సహా.. రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థలు అన్నీ ఏదో ఓ సందర్భంలో సవాళ్లను ఎదుర్కొంటూనే ఉంది. దీనికి కారణం రాజకీయ వ్యవస్థ. ప్రజలు ఇచ్చిన అధికారంతో మిగతా వ్యవస్థలను అదుపు చేయాలని రాజకీయ వ్యవస్థ అంతకంతకూ భావిస్తూ పోతూండటమే సమస్యలకు మూలం అవుతోంది. అదే ప్రజాస్వామ్యానికి పెను సవాల్‌గా మారే అవకాశం కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో భారత ప్రజాస్వామ్యం ఎదుర్కొనే అతి క్లిష్టమైనసమస్య కూడా ఇదే కావొచ్చు.

**కామెర వెంకటస్వామి,**
**సీనియర్ జర్నలిస్టు**

# జ్ఞానానికి గేట్‌వే..

సమాచార సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి సమాజంలో గ్రంథాలయాల పాత్ర కీలకమైనది. విద్య, పరిశోధన, సంస్కృతి, సమాచార వ్యాప్తికి తోడ్పాటునివ్వడంలో గ్రంథాలయాల పాత్ర అనిర్వచనీయం. ఈ డిజిటల్ యుగంలో లైబ్రరీలు ఈ–బుక్స్, అకడమిక్ జర్నల్స్, రీసెర్చ్ పేపర్లు, మల్టీమీడియా కంటెంట్ సహా తక్షణం అందుబాటులో వుండే సమాచార భాండాగారాలు. ఇంటర్నెట్ అనుసంధానంతో భౌగోళిక సరిహద్దులను దాటి...సమాచారం పొందటానికి అవకాశం ఏర్పడింది. విద్యార్థుల నుంచి పరిశోధకుల వరకు అనంతమైన సమాచారాన్ని ఈ లైబ్రరీలు అందిస్తాయి. చదువుల నైపుణ్యాలను మెరుగుపర్చడానికి, వివిధ విషయాలపై అవగాహన పెంచడానికి...జీవితకాలం తోడుండే నేస్తం లైబ్రరీ. ప్రపంచస్థాయి నుంచి మండల స్థాయి, కళాశాల, పాఠశాల స్థాయి వరకు గ్రంథాలయాలు వున్నాయి. గ్రంథాలయాలంటే కేవలం పుస్తకాల వరుసలు కాదు, వివిధ పత్రికల సమాహారం అంతకన్నా కాదు. గ్రంథాలయం..ఆలోచనా స్రవంతి...నిశ్శబ్ద చైతన్య దీపిక. మంచి పుస్తకం కొత్త ఆలోచనలను రేకెత్తిస్తుంది. మంచి పుస్తకమిచ్చే మనశ్శాంతి అనుభవించేవారికే తెలుస్తుందంటారు. ప్రతి ఇంట్లో వంటగది వున్నట్లే పుస్తకాల గది కూడా వుండాలి. 'పుస్తకాలులేని ఇల్లు ఆత్మలేని శరీరం వంటిది' అంటారు. మహాకవి కాళిదాసు జ్ఞానాన్ని సుగంధంతో పోల్చారు. పువ్వు వలే పుస్తకం కూడా ఎలాంటి లాభాపేక్ష లేకుండా నలుదిక్కులా పరిమళాన్ని వెదజల్లుతుందని అంటారాయన. 'నేను నా లైబ్రరీలోకి వెళ్లానంటే... ప్రపంచ చరిత్ర అంతా నా కళ్ల ముందు కనిపిస్తుంది అంటారు అలెగ్జాండర్ స్మిత్. దేశ చరిత్ర, కళలు, సంస్కృతులు–పుస్తకాలు లేకుండా వర్థిల్లవు. అధ్యయనం లేకుండా ఏ రంగంలోనూ ఎవరూ రాణించలేరు. గొప్ప సంస్కృతులు గొప్ప చరిత్రగా మనగలగడానికి పుస్తకాలు, గ్రంథాలయాలు వారధులు. 'పుస్తకాలు నా మనస్సుకు, హృదయానికీ రెక్కలనిచ్చాయి/ నేను బురద నుంచి బయటపడటానికి యెంతో తోడ్పడ్డాయి/ పుస్తకాలు చదవకపోతే నా చుట్టూ వున్న మౌఢ్యంలోనూ, నీచంలోనూ మునిగిపోయి వుండేవాడ్ని!/ విశాలమైన ప్రపంచ దృశ్యాలను పుస్తకాలు నా ముందు పరిచాయి' అంటాడు మక్సీం గోర్కీ. దేశ ప్రజలను అలాంటి మౌఢ్యంలోకి, నీచంలోకి నడిపించడానికి, సమాజ వికాసానికి వారధిగా వున్న లైబ్రరీలకు గండి కొట్టడానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం పావులు కదుపుతోంది. భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి, ఆ స్థానంలో మనుస్మృతిని తీసుకురావాలని ఆర్ఎస్ఎస్ ఒక పథకం ప్రకారం యత్నిస్తోంది. ఇప్పటికే విశ్వవిద్యాలయాలు, కేంద్ర సంస్థలు, శాస్త్ర, పరిశోధనా సంస్థలన్నిటినీ సంఘ్ పరివారంతో నింపేశారు. శాస్త్ర పరిశోధనలకు అందజేసే అవార్డులను నిలిపేశారు. డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని పాఠ్యాంశం నుంచి తొలగించారు. పాఠ్యాంశంగా వున్న గాంధీ జీవిత చరిత్రను తొలగించి, సావర్కర్ చరిత్రను జోడించారు. సంఘ్ పరివారాన్ని దేశవ్యాప్తంగా విస్తరింపజేస్తూ దళిత, ఆదివాసీ యువతపై కేంద్రీకరించి వారిలో బూజుపట్టిన మనువాద భావాలను నింపుతున్నారు. ఇవన్నీ ఒకెత్తు అయితే...తాజాగా దేశంలోని గ్రంథాలయాలను తన గుప్పిట్లోకి తెచ్చుకొనేందుకు పథకాలు రచిస్తోంది. గ్రంథాలయాల పనితీరులో జోక్యం చేసుకొని, సంఘ్‌పరివార్ భావజాలాన్ని వ్యాప్తి చేయడమే పనిగా పెట్టుకుంది. ఇదే జరిగితే... ఇప్పటివరకూ విజ్ఞానాలయాలుగా వున్న గ్రంథాలయాలు...అజ్ఞాన సమాచారంతో నిండిపోతాయి. గ్రంథాలయాలు కేవలం పుస్తక నిక్షేపాలు కాదు... అవి సమాచార వనరులు. జ్ఞాన సముపార్జన కేంద్రాలు. నూతన భావాల ఉత్పాదనకు, నూతన విజ్ఞాన సృష్టికి నిలయాలు. 'ప్రజల చైతన్యంలో మనం నాటిన విత్తనాలు మొలకెత్తకుండా ఎల్లకాలం వుండబోవు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో తనిఖీలు నిర్వహించిన అసిస్టెంట్ కలెక్టర్



గోకవరం ఆగష్ట 14 ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రంలో గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిని తూర్పు గోదావరి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ యస్వంత్ కుమార్, డి.సి.యెస్.హెచ్.సనత్ కుమారి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ని అందించే వివిధ సేవల మీద ఆరాతీశారు.ప్రభుత్వ పథకాలైన ఆరోగ్యశ్రీ కేసులు అందించే సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఖర్చు తో కూడిన కేసులకు ఆపరేషన్స్ నిర్వహించి ప్రజలకు సేవలు అందించుటలో ఆసుపత్రి ప్రధాన వైద్యురాలు డా.వనజకుమారిని అభినందించారు.ఆసుపత్రి లో లేబర్ రూమ్ వివిధ రూమ్స్ పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు.కొత్తగా నిర్మాణం లో నున్న ఆసుపత్రి సెప్టెంబర్ నెలాఖరులోగా క్రింది భాగం తయారు చేసి ఇస్తారని నిర్మాణవిభాగం వారు తెలిపగా పనులు త్వరితంగా పూర్తి చేయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు.డా.రవి,డా.ఝాన్సీ, డా.గంగాధర్, డా.రామలక్మి, డా.భార్గవి, డెంటల్ సర్జన్ తదితరులు పాల్గొన్నారు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి: చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి



చీరాల, ఆగష్టు 14, ప్రజాపాలన : ప్రజలకు ఇబ్బందులు లేకుండా, చూడాల్సిన బాధ్యత అధికారులదే నని, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నా రు. చీరాల మునిసిపల్ పరిధి లోని 24వ వార్డులో నూతనంగా నిర్మించిన రోడ్లు, డ్రైన్స్ ను చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి పరిశీలించారు.అధికారులకు తగు సూచనలు, సలహాలు తెలియజేస్తూ, వార్డులో తిరుగుతూ, ప్రజల యొక్క సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడికక్కడే ఆయా సమస్యలను, తక్షణమే పరిష్కరించాలని, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశా రు. కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సిలర్ ఈసర్ల సుజాత, మున్సిపల్ డి.ఇ.ఐసయ్య, ఏ.ఇ.కట్టా రవి, వార్డు ప్రజలు,అధికారులు పాల్గొన్నారు.

## క్రీడలకు పట్టభద్రుల సంఘ ప్రోత్సాహం




వేటపాలెం, ఆగష్టు 14, ప్రజాపాలన : క్రీడల ద్వారానే ఆరోగ్యం, మానసిక ఎదుగుదల, ఏకాగ్రత పెంపొందుతుందని , అందుకనుగుణంగా, వేటపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు,క్రీడా సామాగ్రి నిమిత్తం, పట్టభద్రుల సంఘం కార్యాలయంలో, హైస్కూల్ ఇంఛార్జి ప్రధానోపాధ్యాయురాలు కె.హిమజాకుమారి కి, సంఘ అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు సంఘంద్వారా, రు.10,516/- లు అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన సంఘం ప్రేరకులు, సభ్యులు, వేటపాలెం రోటరీ క్లబ్ అధ్యక్షులు బట్ట మోహన రావు మాట్లాడుతూ, విద్యార్థు ల విద్యాభివృద్ధికి క్రీడలు ఎంతో దోహద పడతాయని, పట్టభద్రుల సంఘ సహకారంతో పాటు, వేటపాలెం రోటరీ క్లబ్ కూడా సహకారం అంద చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ సందర్భంగా హెచ్.ఎం.హిమజాకుమారి మాట్లాడుతూ, పట్టభద్రుల సంఘం వారు హైస్కూల్లో, పేద, బడుగు విద్యార్థుల విద్యాభివృద్ధికి, అందిస్తున్న సహకారం ప్రశంసనీయమన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య అనుసంధానం చేసే నిమిత్తం, ఇటీవల పట్ట భద్రుల సంఘం వారు, పదో తరగతి విద్యార్థులకు,హోమ్ టాస్క్ డైరీలు పంపిణీ చేయడం వల్ల, విద్యార్థుల చదువుపై ఆసక్తి మెరుగైందని, ఆనందం వ్యక్తం చేస్తూ, సంఘం వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు, సంఘం సభ్యులు రావి మస్తాన్ రెడ్డి, ప్రత్తి శరత్ బాబు, గుంటి సుబ్రహ్మణ్యం, గుడుమూటి శేఖర్, పూల శ్రీనివాస రావు, వేటపాలెం జడ్పీ హైస్కూల్ ఇన్చార్జి హెచ్.ఎం.కె.హిమాజా కుమారి, జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు ఎస్.వసుధ కుమారి, వి.వెంకట రమణ, పి.పద్మ తదితరులు పాల్గొన్నారు.

# చిక్కిన చిరుత...

### ఊపిరిపీల్చుకున్న అధికారులు, భక్తులు



తిరుపతి, ఆగస్టు 14, :ఓ చిన్నారి ప్రాణం తీసి... భక్తులను భయభ్రాంతులకు గురిచేసి.... అధికారులను పరుగులు పెట్టించిన మ్యాన్ ఈటర్ చిరుతు ఎట్టకేలకు బోనుకు చిక్కింది. మూడు రోజులు ముప్పుతిప్పలు పెడుతూ వచ్చిన చిరుతను తిరుమల తిరుపతి దేవస్థాన అటవీ అధికారులు రాత్రి బంధించారు. రెండు రోజులుగా తిరుమలకు కాలి నడకన వెళ్లాలంటే టెన్షన్ టెన్షన్. మనిషి రక్తం రుచిమరిగిన చిరుత ఎటు నుంచి వచ్చి దాడి చేస్తుందో అన్న ఆందోళన ఉండేది. దీంతో భక్తులకు హాని లేకుండా తగిన జాగ్రత్తలు టీటీడీ తీసుకున్నప్పటికీ భయం మాత్రం వదల్లేదు. అందుకే రెండు రోజుల పాటు శ్రమించిన అధికారులు చిరుతను బంధించారు. మనిషి రక్తం రుచిమరిగిన చిరుత తిరిగే ప్రాంతాలను గుర్తించిన అటవీ శాఖాధికారులు వేర్వేరు ప్రాంతాల్లో బోనులు ఏర్పుటు చేశారు. అదే మాదిరిగా చిన్నారిపై దాడి జరిగిన ప్రదేశంలో కూడా ఓ బోను ఉంచారు. ఒకరోజు గ్యాప్ ఇచ్చిన చిరుత ఆదివారం అర్థరాత్రి మళ్లీ వేటకు వచ్చింది. బోనులో చిక్కింది. రెండు రోజుల క్రితం ఆరేళ్ల చిన్నారి చిరుత బలి తీసుకుంది. ఇది దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. లక్షల మంది వచ్చే తిరుమల కొండపై చిన్నారిని చిరుత చంపేయడంతో అధికారులు హై అలర్ట్ అయ్యారు. చిరుత సంచరించే నాలుగు ప్రాంతాలను అధికారులు గుర్తించారు. ఆ ప్రదేశాల్లో బోనులను ఏర్పాటు చేశారు. చిన్నారిని చంపినప్పటి నుంచి ఆరు ప్రాంతాల్లో చిరుత సంచరించినట్టు అధికారులు చెబుతున్నారు. అనుకున్నట్టుగానే చిరుత చిన్నారి ప్రాణం తీసిన ప్రాంతానికే వచ్చి చిక్కింది. అర్థరాత్రి టైంలో బోనులో పడిన విషయాన్ని క్షేత్రస్థాయి సిబ్బంది ఉన్నతాధికారులకు తెలియజేశారు. చిరుత చిక్కడంతో అటు టీటీడీ అధికారులు, వెంకటేశ్వరుడి భక్తులు ఊపిరి పీల్చుకున్నారు. తిరుమలకు వెళ్లే నడకదారిలో రాత్రి వేళలో వన్యమృగాల సంచారం ఎక్కువ కావడంతో అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సాయంత్ర ఐదు గంటల తర్వాత టూవీలర్స్‌ను అనుమతించడం లేదు. చిన్నారులకు ప్రత్యేక ట్యాగ్స్ వేస్తున్నారు. సాయంత్రం రెండు గంటల తర్వాత వారిని కూడా నడక మార్గంలో అనుమతించడం లేదు. సోమవారం టీటీడీ కొత్త ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి హైలెవల్ కమిటీతో సమావేశం కానున్నారు. తిరుమల భక్తుల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించనున్నారు. శనివారం ఒక్క రోజే అలిపిరి నడక మార్గం, ఘాట్ రోడ్డులో ఐదు ప్రాంతాల్లో చిరుత సంచారం జరిగింది. అలిపిరి నుంచి గాలిగోపురం వరకు మూడు ప్రాంతాలలో, గాలిగోపురం నుంచి 7వ మైలు ప్రాంతంలో చిరుత సంచరిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. ఆదివారం ఉదయం 6:30 గంటల ప్రాంతంలో రెండోవ ఘాట్ రోడ్డులోని 38వ మలుపు వద్ద చిరుత వాహనదారులను తారాస పడింది. వాహనదారులు సమాచారం మేరకూ ఘటన స్థలం వద్దకు చేరుకున్న అటవీ శాఖా అధికారులు ఆ ప్రాంతంను జల్లెడ పట్టారు.. అదే విధంగా ఆదివారం సాయంత్రం 2450వ మెట్టు వద్ద భక్తులకు చిరుత కనిపించడంతో ఒక్కసారిగా భయాందోళనకు గురైన భక్తులు వేంటనే సమీపంలో ఉన్న సిబ్బందికి సమాచారం ఇచ్చారు.. దీంతో ఘటన స్థలంకు చేరుకున్న అటవీ శాఖ సిబ్బంది చిరుత పులి మళ్లీ నడక మార్గంలోకి రాకుండా భారీ శబ్దాలు చేస్తూ చిరుతను అటవీ ప్రాంతంలోకి తరిమే ప్రయత్నం చేశారు. చివరకు అర్థరాత్రి మళ్లీ వచ్చిన చిరుత బోనులో చిక్కింది. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## కాంగ్రెస్ లో బీసీ నేతల అసంతృప్తి

హైదరాబాద్, ఆగష్టు 14, : తెలంగాణ కాంగ్రెస్‌లో జిల్లా అధ్యక్షులుగా ఓసీలే ఎక్కువ మంది ఉన్నారని.. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సరైన ప్రాధాన్యత లభించడంలేదంటూ కొందరు బీసీ నాయకులు ఆరోపిస్తున్నారు. పార్టీలోనే ఉన్న సినీయర్ బీసీ నేతలను కాదని, కొత్తగా వచ్చినవారికి పదవులు లభిస్తున్నాయని ఆసమ్మతి తెలిజేస్తున్నారు. తెలంగాణ కాంగ్రెస్‌లో ప్రస్తుతం జిల్లా అధ్యక్షుల జాబితాను ఓ సారి పరిశీలిస్తే.. ఓసీలు 22, బీసీలు 6, ఎస్సీలు 3, ఎస్టీలు 2, మైనార్టీల తరఫున ఇద్దరు ఉన్నారు. బీసీ నాయకులకు 6 జిల్లాలను మాత్రమే ఇచ్చిన కాంగ్రెస్ సామాజిక న్యాయాన్ని ఎలా చేస్తుందనేది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. అటు 22 మంది ఓసీ నాయకుల్లో కూడా 15 జిల్లాల అధ్యక్షులు రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారే కాగా.. వెలమ 4, వైశ్య, ఠాకూర్, కమ్మ సామాజిక వర్గాల నుంచి ఒక్కొక్కరే ఉన్నారు. జిల్లా అధ్యక్షుల లెక్కలు ఇలా ఉన్న నేపథ్యంలో.. అందరిని కలుపుకొని పోవాలని చెప్పిన కాంగ్రెస్ అధిష్టానం మాటలను రాష్ట్ర నాయకత్వం పట్టించుకోవడం లేదా? లేదా అధిష్ఠానాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారా? అనే అనుమానాన్ని కొందరు బీసీ నేతలు వ్యక్తం చేస్తున్నారు.తాజాగా రాష్ట్రంలోని మూడు జిల్లాలకు డీసీసీ అధ్యక్షుల నియామకం జరిగిన విషయం తెలిసిందే. వీరిలో నిర్మల్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన శ్రీహరి రావు.. మహేశ్వర్ రెడ్డి హస్తం పార్టీ నుండి వెళ్లిపోయాకా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కానీ పీసీసీ చీఫ్ రేవంత్ మాత్రం కాంగ్రెస్‌లో సీనియర్ నేతలు వీళ్ళు అంటూ రికమండేషన్ చేయడంపై కూడా సీనియర్ బీసీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. జనగామ డీసీసీ విషయంలో.. పొన్నాల లక్ష్మయ్య కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మొదటి నుంచి కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని వ్యతిరేకించే పొన్నాల.. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రతాప్ రెడ్డిని కోమటిరెడ్డి వెంకటరెడ్డి సిఫార్స్ చేయడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇదే విషయమై ఢిల్లీ పెద్దలకు కూడా ఫిర్యాదు చేశారు పొన్నాల. బీసీ నేత పొన్నాలకి చెక్ పెట్టడానికే.. కొమ్మూరిని తెచ్చి పెట్టారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. పీసీసీ చీఫ్‌గా పని చేసిన పొన్నాల విషయంలోనే ఇలా ఉంటే.. మిగిలిన చోట పరిస్థితి ఏంటన్న వాదన లేకపోలేదు.ఇక ప్రచార కమిటీ ఛైర్మన్ మధు యాష్కీకి.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కో ఛైర్మన్‌ని చేసి ఆయన్ను కట్టడి చేసేందుకు ప్రయత్నిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ఉద్యమ కారుడు పొన్నం ప్రభాకర్‌కి ఇప్పటి వరకు పదవి లేదని, ఆయన తర్వాత పార్టీలోకి వచ్చిన ఓసీ నేతలకు మాత్రం పదవులు ఇస్తున్నారని కొందరు బీసీ నేతలు వాపోతున్నారు. పార్టీ పదవుల్లోనే సామాజిక న్యాయం లేదు, సీనియర్ నేతలకే చెక్ పెట్టె పనిలో ఉన్నారనే ఫిలింగ్ కొందరు బీసీ నేతల్లో ఉంది. భువనగిరి కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవ రెడ్డి పార్టీలో సీనియర్ లీడర్ కావడంతో ఆయన విషయంలో ఎలాంటి అభ్యంతరాలు లేనప్పటికీ.. మిగిలిన ఇద్దరూ పార్టీలో జూనియర్స్ అని, వారి కంటే సినీయర్ బీసీ నేతలు ఉన్నారని కొందరి వాదన. ఇలా తెలంగాణ కాంగ్రెస్‌లో బీసీ నాయకుల సంతృప్తి, కొత్తవారికే ప్రాధాన్యతనిస్తున్నారని అసమ్మతి నెలకొంది. అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తున్న వేళ పార్టీ నాయకత్వం వెంటనే ఈ సమస్యలపై దృష్టి సారించాలని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పటిష్టమైన భద్రత..

ఢిల్లీ: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఢిల్లీ ముస్తాబైంది. ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగురవేసి, జాతినుద్దేశించి ప్రసంగించనున్నారు. ఆగష్టు 15 సందర్భంగా భద్రతా సంస్థలు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నాయి. ఢిల్లీ పోలీసులతో పాటు ఇతర ఏజెన్సీలకు చెందిన సుమారు 10వేల మందికిపైగా ఎర్రకోట వద్ద మోహరించారు. అలాగే ప్రత్యేక శిక్షణ పొందిన కమాండోలను యమునా నదిలో మోహరించారు. దీంతో పాటు డ్రోన్లతో ఆ ప్రాంతాన్ని పర్యవేక్షిస్తున్నారు. ఎర్రకోట నుంచి ఢిల్లీ సరిహద్దుల వరకు ప్రత్యేకంగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం అర్ధరాత్రి నుంచి ఢిల్లీ సరిహద్దులను మూసివేయనున్నారు.సరిహద్దుల్లో వాహనాలను తనిఖీ చేసిన తర్వాత ఢిల్లీలోకి అనుమతించనున్నారు. అలాగే సరిహద్దుల నుంచి వచ్చే వారిపై ప్రత్యేక నిఘా ఉంచారు. ఉగ్రవాదులు, దుండగులకు సంబంధిన సమాచారం విషయంలో ఢిల్లీ పోలీసులు పొరుగు రాష్ట్రాల పోలీసులతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఎర్రకోట దగ్గర పీసీఆర్ వ్యాన్ నిరంతరం గస్తీ తిరుగుతున్నది. ఎన్ఎస్‌జీ, ఎస్‌పీజీ, పారామిలటరీ బలగాలు, ఢిల్లీ పోలీసుల సిబ్బందిని మోహరించారు. ఎర్రకోట వద్ద యాంటీ-ఎయిర్‌క్రాఫ్ట్ గన్‌ని మోహరించారు. దీని సహాయంతో ఎర్రకోట పరిసరాల్లో ఎగిరే ఎలాంటి వస్తువునైనా నియంత్రించనున్నది.

## కృషి, పట్టుదల, క్రమశిక్షణ లే ఉన్నతి కి సోపానాలు: ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రెహానా





చీరాల, ఆగష్టు 14, ప్రజాపాలన : కృషి, పట్టుదల, క్రమ శిక్షణలే ఉన్నతికి సోపానాలని, కృషి, పట్టుదల, క్రమశిక్షణలతో ఉన్నత శిఖ రాలకు ఎదగాలని, చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రెహానా విద్యార్థినీ,విద్యార్థులకు పిలుపునిచ్చారు. చీరాల మండల న్యాయ సేవాధికారసంస్థ ఆధ్వర్యంలో, వేటపాలెంమండలం రామాపురం లోని,చీరాల ఇంజనీరింగ్ కాలేజీలో న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా, " ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్‌యాక్ట్ 1997" మీద నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో, ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌కె.రెహానా హాజరైయ్యారు. విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ . రెహానా మాట్లా డుతూ,ర్యాగింగ్ వంటి నేరాలకు,విద్యార్థులంతా దూరంగా ఉండాలన్నారు. కృషి,పట్టుదల, క్రమశిక్షణలతో చదువు మీద దృష్టి పెట్టడం ద్వారా, జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ర్యాగింగ్ వలన కలిగే నష్టాలను వివరిస్తూ, నివారణకు చేప ట్టా ల్సిన చర్యలపై, అవగాహన కల్పించేందుకు, సంబంధిత వివరాలు ఉన్న బ్యానర్ ను, జడ్జి చేతుల మీదుగా ఆవిష్క రించారు. కార్యక్రమం లో చీరాల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రవికుమార్, చీరాల బార్అసోసియేషన్ అధ్యక్షులు జి.రమేష్ బాబు, సీనియర్ న్యాయ వాదులు శ్రీకాంత్ ఠాకూర్, ఏ.సతీష్ రెడ్డి, ప్రముఖ ట్రైనర్ పి.అన్వేష్, పి.ఎల్.వి లు ఎస్.డి.మతీన్, షిలోహ్ ఆర్క్, ప్రొఫెసర్లు, బోధనేతర సి బ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వార్డు మెంబర్ల ఎన్నిక ఏకగ్రీవం



వేటపాలెం, ఆగష్టు 14, ప్రజాపాలన : వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ ఎన్నికలలో, చీరాల శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణ మూర్తి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కరణం వెంకటేష్ లు బలపరిచిన ఇరువురు అభ్యర్థులు ఏక గ్రీవంగా ఎన్నికైనట్లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారి కాశీ విశ్వనాధ్ వెల్లడించారు. 6వ వార్డు అభ్యర్థిగా, పొట్లూరి మహాలక్ష్మ య్య, 10 వార్డు అభ్యర్థినిగా గౌరాబత్తుని నాగరాజు కుమారి లు, ఏకగ్రీవంగా వార్డు మెంబర్స్ గా ఎన్నికైనట్లు, రిటర్నింగ్ అధికారి కాశీ విశ్వనాధ్ ప్రకటించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి విశ్వనాథ్, ఎంపీడీఓ నేతాజీ ల చేతుల మీదుగా, ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులకి, ధృవీకరణ పత్రాలను అందజేశారు.



# ఆంధ్రప్రదేశ్ మహిళా శక్తికి "చేయూత"

## నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి





పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 14 (ప్రజాపాలన ప్రతినిధి )వైఎస్సార్ చేయూత, ఆసరా పథుకాల సహకారంతో పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట నియోజవర్గం పట్టణంలోని మొట్టమొదటిసారిగా 10వ వార్డ్ లోని మొదులైన ఓ లి"చేయూత మహిళా మార్ట్" డ్వాక్రా అక్క చెల్లెమ్మలు మరియు ప్రభుత్వ అధికారులతో కలిసి సోమవారం నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం రొంపిచర్ల మండలంలోని 11మంది లబ్ధిదారులకు 11 యూనిట్లు గాను 75,000 చొప్పున 8,25,000 లక్షలు చొప్పున శ్రీనిధి ద్వారా పంపిణీ చేయడం జరిగింది. నరసరావుపేట మరియు రొంపిచర్ల మండల గాను 180 మంది డ్వాక్రా మహిళలకు జీవనోపాధి కింద కుట్టు మిషన్లు గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ , ట్రైన్ కలెక్టర్ కల్పశ్రీ మరియు డిఆర్డిఏ పిడి , మున్సిపల్ కమిషనర్ కలిసి డ్వాక్రా అక్క చెల్లెమ్మలుకు పంపిణీ చేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వైఎస్సార్ చేయూత, ఆసరా పథకాలతో సంఘటితమైన పొదుపు మహిళల వ్యాపార దక్షతకు జిల్లాల్లోని మార్టులు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ప్రభుత్వ ప్రోత్సాహంతో.. రాష్ట్రవ్యాప్తంగా పొదుపు సంఘాల సభ్యులు సంఘటితమై నెలకొల్పిన చేయూత మహిళా మార్టులు కార్పొరేట్ కంపెనీల సూపర్ బజార్‌లకు పోటీగా విక్రయాలు నమోదు చేస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో 14 మార్టులు ఏర్పాటు కాగా రూ.లక్షల్లో విక్రయాలు కొనసాగిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చేయూత, ఆసరా పథకాల ద్వారా అందిస్తున్న ఆర్థిక సాయానికి పొదుపు సంఘాల మహిళలు మరికొంత జోడించి వీటిని ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో పి ఎన్జీ, నైన్, ఏజియో, హెచ్‌యూఎల్, ఐటీసీ, రిలయన్స్ లాంటి ప్రముఖ కంపెనీలు ఈ మార్టులకు నాణ్యమైన సరుకులను తక్కువ ధరకే సరఫరా చేస్తున్నాయి అని డా.గోపిరెడ్డి తెలిపారు.పట్టణ పేద మహిళల ఆర్థిక స్వయం సమృద్ధి సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వం మరో వినూత్న కార్యక్రమం చేపట్టింది. పూర్తిగా డ్వాక్రా మహిళలే యజమానులుగా జగనన్న మహిళా మార్ట్ పేరుతో సూపర్ మార్కెట్లను ఏర్పాటు చేయనుంది. పట్టణ సమాఖ్యల సభ్యుల పొదుపు మొత్తాలే పెట్టుబడిగా.. పురపాలకశాఖ మౌలిక వసతులు సమకూర్చేలా, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆర్థిక సహకారంతో ఈ మార్టుల ఏర్పాటుకు రూపకల్పన చేశారు.

### డ్వాక్రా మహిళలే యజమానులుగా..

పట్టణ మహిళా సమాఖ్యలో సభ్యులుగా ఉన్న మహిళలే ఈ జగనన్న మహిళా మార్ట్‌కు యజమానులు. ప్రతి పట్టణ ప్రాంతంలో డ్వాక్రా సంఘాలతో కూడిన పట్టణ మహిళా సమాఖ్య యూనిట్‌గా దీన్ని ఏర్పాటు చేస్తారు. సమాఖ్య సభ్యులు రూ.200 చొప్పున మండల సమాఖ్య నిధికి జమచేస్తారు. తద్వారా రూ.16 లక్షల పెట్టుబడి నిధి సమకూరుతుంది.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ సున్నా వడ్డీ వంటి పథకాలను కూడా ఈ మార్ట్‌కు వర్తింపజేస్తారు..మహిళల ఆర్థిక స్వయం సమృద్ధే లక్ష్యం సీఎం వైఎస్ జగన్ గారి ఆదేశాల మేరకు పట్టణ మహిళల ఆర్థిక స్వయం సమృద్ధి సాధన కోసం ఈ జగనన్న మహిళా మార్ట్‌లకు రూపకల్పన చేశాం. ఇతర మార్ట్‌ల కంటే తక్కువ ధరకు, నాణ్యమైన సరుకులను అందించడం ద్వారా ప్రజల ఆదరణ పొందేందుకు అన్ని విధాలుగా సహకరిస్తాం అని డా.గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ , ట్రైన్ కలెక్టర్ కల్పశ్రీ మరియు డిఆర్డిఏ పిడి , మున్సిపల్ కమిషనర్ , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీపీ, జడ్పిటిసి, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు వార్డు ఇన్చార్జిలు, పొదుపు సంఘాల సభ్యులు, ఆర్పీలు, డ్వాక్రా అక్క చెల్లెమ్మలు, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన జెండా ఆవిష్కరణ



ముప్పాళ్ళ ప్రజాపాలన ప్రతినిధి: సిరిగిరి పవన్ కుమార్ ఆధ్వర్యంలో గొల్లపాడు గ్రామ అధ్యక్షుడు పోగుల రాము నేతృత్వంలో గ్రామ జనసైనికులు ఏర్పాటు చేసిన నూతన జనసేన జెండా ఆవిష్కరణ సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు శ్రీ బొర్రా వెంకట అప్పారావు గారి చేతుల మీదుగా ఈ యొక్క జనసేన నూతన జెండా ఆవిష్కరించడం జరిగినది ముందుగా ముప్పాళ్ళ మండలం నుండి భారీ బైక్ ర్యాలీతో జన సైనికులు మరియు మండల అధ్యక్షుడు నియోజకవర్గం వెంకట అప్పారావు గారికి స్వాగతం మొదట గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో బొర్రా వెంకట అప్పారావు గారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఇంటింటికి పవన్ అన్న ప్రజాబట్ట కార్యక్రమం నిర్వహించి ఎస్సీ ఎస్టీ కాలనీలో సందర్శించి వారి యొక్క కష్టనష్టాలు తెలుసుకుంటూ వారికి ఇబ్బందులని తెలుసుకొని ఒక ప్రభుత్వంలో వారికి రావలసిన నిధులు ఏవైతే ఉన్నాయో అవి ఏ విధంగా దారి మళ్ళిస్తున్నారో వాళ్లకు జరిగిన అన్యాయం గురించి వాళ్లకు వివరిస్తూ మీరందరూ మీ బిడ్డగా ఒకసారి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి అవకాశం ఇచ్చి 2024లో ముఖ్యమంత్రిగా అవకాశం ఇవ్వాలని మీ యొక్క ఓటు గాజు గ్లాస్ గుర్తుకు వేయాలని కోరారుఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీ బొర్రా వెంకట అప్పారావు గారు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యల తో బాధపడుతుంటే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆయన మంత్రివర్గం ఈ రాష్ట్రంలో ప్రజల సమస్యలు గాలికి వదిలేసి కేవలం పొద్దున లేచి నుంచి పడుకునేంతవరకు ఒకటే పనిగా చిరంజీవి గారి గురించి మెగా ఫ్యామిలీ గురించి అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి వ్యక్తిగత విషయాల గురించి వాళ్ళ భార్యల గురించి ఇలాంటి విషయాలు మీద పెట్టిన అంత శ్రద్ధ ఈ రాష్ట్ర ప్రజల సమస్యల మీద పెట్టకపోవటం మన దౌర్భాగ్యం అని ఇలాంటి నాయకులని మన ఓట్లు వేసి ఎన్నుకున్నందుకు మనందరం చాలా సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితిని తెచ్చుకున్నామని దేవాలయం లాంటి అసెంబ్లీలో రాష్ట్ర అభివృద్ధి గురించి రాష్ట్రంలో ప్రజల సమస్యల గురించి మాట్లాడాల్సిన మంత్రులు తల్లిదండ్రులు చిన్న పిల్లలు చూసి సిగ్గుపడే అంతగా భాషా మాట్లాడుతున్నారని ప్రజలకు తెలియజేశారు ఈ రాష్ట్రం నుంచి ఈ సైకో ముఖ్యమంత్రిని తన ప్రభుత్వాన్ని రేపు జరగబోయే 2024 ఎలక్షన్ లో బంగాళాఖాతంలో కలపాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఇక్కడున్న స్థానిక మంత్రి అంబటి గారు తన ఆస్తులు కూడా పెట్టుకున్నారు తప్ప ప్రజలకు ఎలాంటి పనులు చేసిన దాఖలాలు లేవు నియోజకవర్గానికి కనీస అభివృద్ధి కూడా చేయని పరిస్థితి ఆయన ఇచ్చిన శాఖ ఎంటో కూడా తెలియక కేవలం ప్రెస్ మీట్ లు పెట్టి మెగా ఫ్యామిలీని మరియు జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి వ్యక్తిగత జీవితాల గురించి మాట్లాడడం తప్ప ఈ సత్తెనపల్లి నియోజకవర్గ సమస్యల మీద కనీసం దృష్టి ఇప్పటి కన్నా పెట్టాలని కోరారుఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మండల అధ్యక్షులు కౌన్సిలర్ ప్రోగ్రాం కమిటీ మెంబర్స్ సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు వీర మహిళలు జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి: ఎంపీపీ సుంకర



గోకవరం ఆగస్ట్ 14 ప్రజాపాలన: మండల కేంద్రమైన గోకవరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని ఎంపీపీ అన్నారు. గోకవరంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ఆధ్వర్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు ఫీజిబులిటీ కమిటీ కోరారు. గోకవరంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించేందుకు కాకినాడ కలెక్టర్, ఉన్నతవిద్య ఆర్జెడీల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ సోమవారం గోకవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల వచ్చారు. వీరిని కలిసిన ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు స్థానిక ప్రజాప్రతినిధులు కమిటీకి వినత పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గోకవరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి రెండు దశాబ్దాలు గడిచిన నేటికీ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. రాజమహేంద్రవరం వరకు వెళ్లి చదువుకోలేక పలువురు విద్యకు దూరమయ్యే పరిస్థితులు ఉన్నాయన్నారు. డిగ్రీ కళాశాల మంజూరు చేసి వచ్చే విద్యా సంవత్సరం నుంచైనా తరగతులను ప్రారంభించాలని కోరారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్, జగ్గంపేట డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చంద్రనాయుడు మాట్లాడుతూ కళాశాల ఏర్పాటుకు ఉన్న అవసరాలను గుర్తించడం జరిగిందన్నారు. దీనిపై నివేదిక తయారుచేసి ఉన్నత అధికారులకు అందజేస్తామన్నారు. డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలంటే ఐదు నుంచి పది ఎకరాల స్థలం అవసరం ఉందన్నారు. అందుబాటులో ఉన్న పలు స్థలాల వివరాలను ఎంపీపీ తదితరులు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సుంకర వీరబాబు, వరసాల ప్రసాద్, పులపర్తి బుజ్జి, నరాల శెట్టి నరసయ్య, మంగరౌతు శ్రీనివాసరావు, తుమ్మల శివాజీ, తోలేటి రాంప్రసాద్, చంద్ర, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ గ్రీన్ అంబాసిడర్స్ వర్కర్స్ జీతాలను వెంటనే విడుదల చేయాలి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఆగస్టు 14 (ప్రజాపాలన ప్రతినిధి.): పల్నాడు జిల్లాలో పనిచేస్తున్నటువంటి ''స్వచ్ఛభారత్ గ్రీన్ అంబాసిడర్స్ వర్కర్స్" కు గత సంవత్సరము నుండి జీతాలు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే పెండింగ్లో ఉన్నటువంటి జీతాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని ఏఐటీయూసీ స్వచ్ఛభారత్ గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా పల్నాడు జిల్లా "జిల్లా పరిషత్" కార్యాలయం వద్ద స్వచ్ఛభారత్ కార్మికుల సమస్యలపై ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి పల్నాడు జిల్లా ఏఐటీయూసీ నాయకులు బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ: "స్వచ్ఛభారత్ గ్రీన్ అంబాసిడర్స్ కార్మికులు గత సంవత్సరము నుండి జీతాలు లేకుండా పనులు చేస్తూ ఉంటే ఈ ప్రభుత్వం కళ్లు మూసుకొని ఉందా, వీరి సమస్యలు ప్రభుత్వానికి కనబడట్లేదా నాడు జీవో నెంబర్ 680 ప్రకారం వీరికి 10,000 వేతనం ఇవ్వాల్సి ఉంటే వీరికి 6,000 మాత్రమే ఇస్తున్నారని అవి కూడా సంవత్సరాలు పాటు పెండింగ్లో ఉండటం వల్ల వీరి కుటుంబాలు గడవక చివరికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే వీరికి పీఎఫ్ ,ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని యూనిఫామ్, చెప్పులు, కొబ్బరినూనె, సబ్బులు ,బెల్లం మొదలగు పనిముట్లు కూడా ఇవ్వాలని అవేమీ ఇవ్వకుండా వీరితో వెట్టిచాకిరి చేస్తున్నారని కార్మికులు ఇల్లు గడవక సర్పంచులను జీతాలు అడిగితే సర్పంచులు చేస్తే చేయండి లేకపోతే మానుకోండి మేము చేయగలిగింది ఏమీ లేదని చెప్పడంతో కార్మికులు తీవ్ర మనోవేదనకు గురై ఆకలి మంటలతో అల్లాడిపోతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్నటువంటి జీతాలను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని విమర్శించారు". అనంతరం జిల్లా పరిషత్ అధికారికి విన్నతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి జిల్లా నాయకులు ఉప్పలపాటి రంగయ్య ,వైదన్ వెంకట్, స్వచ్ఛభారత్ కార్మికులు జీవరత్నం, ఆరోగ్యం ,పిన్న బోయిన వెంకటేశ్వర్లు, సుబ్బారావు, భాస్కరరావు, ఆనంద్, లక్ష్మి ,సరోజినీ, తదితర స్వచ్ఛభారత్ కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు బస్సు ఏర్పాటు చేయాలి: ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్



ఆదోని ప్రజాపాలన ప్రతినిధి :ఆదోని నుండి పుట్టుకలమారి ఏపీ మోడల్ పాఠశాలకు మరో రెండు బస్సులు ఏర్పాటు చేయవలసినదిగా ఏ ఐ యస్ యఫ్ కార్యవర్గ సభ్యులు ఈశ్వర్ ఏఐవైఎఫ్ ఆస్పరి మండల కార్యదర్శి రమేష్ బి డి యస్ యఫ్ రాష్ట్ర కన్వీనర్ రమేష్ ఆదోని సబ్ కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఆస్పరి మండలం పుట్టుకలమారి ఏపీ మోడల్ స్కూల్లో చదువుతున్నటువంటి విద్యార్థులకు సాయంత్రం 4:00 గంటలకు పాఠశాల నుండి విద్యార్థి బస్ రావాలని కోరడమైనది.ఏపీ మోడల్ స్కూలుకు దాదాపు 700 మంది విద్యార్థులు ఉన్నారని మరియు వారిలో చాలామంది పాఠశాలకు రావడానికి వివిధ గ్రామాల నుండి బస్ సర్వీస్ ను ఉపయోగిస్తున్నారని సబ్ కలెక్టర్ గారికి తెలియజేశారు. గతంలో ఆదోని నుండి మా పాఠశాలకు ఉదయం రెండు బస్సులు ఉండేవి , ఒక్కటి సాధరణ సర్వీస్ను మరియు మరొకటి విద్యార్థి బస్ అయితే ప్రస్తుతం మా పాఠశాలకు ఉదయం 7 :-20 గంటలకు ఒక బస్సు వస్తుండడంతో చాలామంది విద్యార్థులు సకలం లో బస్సును పట్టించుకోని పాఠశాలకు రాలేకపోతున్నారు. అని మా పాఠశాలకు వివిధ గ్రామాల నుండి చాలామంది విద్యార్థులు వస్తుందన ఆదోని నుండి మా పాఠశాలకు ఫస్ట్ బస్సు ఉదయం 7:-20 రెండో బస్సు ఉదయం 7 :-40 గంటలకు రెండు బస్సులు ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాము. అదే సమయంలో మా పాఠశాలకు సాయంత్రం 4:-00 గంటలకు వచ్చే విద్యార్థి బస్సు ఇప్పుడు రావడంలేదని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాల పని దినాలలో సాయంత్రం వేళ ఈ విద్యార్థి బస్సును కొనసాగించాలని అన్నారు మరియు విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న డిపో మేనేజర్ రఫిక్ గారిని సస్పెండ్ చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు అన్నారు అనంతరం స్పందనలో సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అర్జిని పరిశీలించిన సబ్ కలెక్టర్ రెండు మూడు రోజులు గడువు లోపు ఈ సమస్య పరిష్కారం అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యోహాన్ , సంజయ్, జ్ఞానేశ్వర్ , పవన్ ,సాయి , యుగంధర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## పాచినీరే విద్యార్థినిలకు ప్రాణదార



రాజుపాలెం- ప్రజాపాలన :మండలకేంద్రమైన రాజుపాలెం కస్తుర్భ గాంధీ విద్యాలయంలో మంచినీటి ఆర్వో సిస్టం పనిచేయకపోవటంతో విద్యార్థినిలు త్రాగునీటి కష్టాలు ఎదురుకుంటున్నారు, త్రాగు నీటి కోసం గ్రామంలో ఉన్న ఆర్ఓ ప్లాంట్ ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది స్పెషల్ ఆఫీసర్ అధికారి నిర్లక్ష్యంమో మండల అధికారుల పర్యవేక్షణ లోపంమో విద్యార్థినిల పాలిట శాపంగా మారుతోంది. వాడకపు నీరు దేవుడెరుగు.. కనీసం త్రాగునీరు కూడా అందించలేని దుస్థితిలో కస్తుర్భ గాంధీ విద్యాలయం ఉందని ప్రతిరోజు త్రాగునీరు అందించే ఆర్ఓ ప్లాంట్ వారు మంచినీటి క్యాన్స్ శుభ్రం పరచకుండా ప్రతి రోజు పాచి పట్టిన కలుషిత నీరు అందిస్తుండడంతో ఆనీరు త్రాగటం వల్ల విద్యార్థినిలు వాంతులు, విరేచనాలు. జర్వాలతో, అస్వస్థతకు గురయ్యే దీర్ఘకాల రోగాలు తమ పిల్లల్ని వేధిస్తున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి విద్యార్థినిలకు మంచినీరు అందేలా చూడాలని తమ పిల్లల రోగాల నుండి కాపాడాలని కోరుతున్నారు.

## 'మహాశక్తి'తో మహిళలకు పెద్దపీట: డాక్టర్ చదలవాడ




పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఆగస్టు 14 (ప్రజాపాలన ప్రతినిధి.): అన్ని రంగాల్లో మహిళలకు పెద్దపీట వేసి, వారిని ఆదుకునేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు గారు తన మొదటి మేనిఫెస్టోలో మహాశక్తి పథకాన్ని రూపొందించారని నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద గారు అన్నారు.మహాశక్తి పథకంపై అవగహన కల్పిస్తూ నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండలం అన్నారం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరవింద బాబు మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో రాక్షసపాలన సాగుతున్నదని పెరిగిన నిత్యావసర ధరలతో సామాన్యులకు పూటగడవక అల్లాడిపోతున్నారని కరెంటు చార్జీలు విపరీతంగా పెంచి జనాల మీద భారం వేశారని ఆరోపించారు ఈ కార్యక్రమంలో నరసరావుపేట తెలుగు మహిళలు మరియు అన్నారం గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## 13వ రోజు రాజన్న ఉచిత భోజన కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట ఆగస్ట్ 14 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణ పరిధిలో,నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కా ర్యాలయం నందు రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో నిరంతరం జరి గే రాజన్న ఉచిత భోజన కార్యక్రమానికి చింతా మధు, శివాని కటారి సూరిబాబు అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని సోమవారం ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉ దయభాను ప్రారంభిం చారుఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ అ భాగ్యులకు,అనాధలకు,నిరుపేదలకు, పట్టణానికి వి విధ పనుల మీద వచ్చే వారి ఆకలని తీర్చడానికి ఈ రాజన్న ఉచిత భోజనం కార్యక్రమం ఏర్పాటు చేయ డం జరిగిందని తెలిపారు.సోమవారం 750 మంది రాజన్న ఉచిత భోజనం చేశారు.

## ఇన్ స్పైర్ మనక్ అవార్డులపై ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమంలో ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కు మార్




నందిగామ ఆగస్టు 14 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఇన్ స్పైర్ మనక్ అవార్డుల పై సైన్స్ ఉ పాధ్యాయులకు నిర్వ హించిన శిక్షణ కార్యక్రమంలో శాసనమండలి సభ్యు లు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొని పోస్ట ర్ ను ఆవిష్కరించారుఅనంతరం ప్రాజెక్టుల ఆన్లైన్ నామినేషన్ల విధానం పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దా గున్న ప్రతిభను వెలికితీసి.. వారిని భావి భారత శాస్త్ర వేత్తలు, మేధావులుగా ఇప్పటి నుంచే తీర్చిదిద్దేం దు కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇన్స్పైర్ మనక్ అవా ర్డుల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. మన చుట్టూ ఎందరో బాల మేధావులు ఉంటారని, తాము చూసిన అంశానికి నూతనత్వం జోడిస్తే అది మరింత మెరుగై న అంశంగా రూపొందించవచ్చనే ఆలోచన వారి మస్తి ష్కంలో ఉంటుందని చెప్పారు.అత్యుత్తమమైన ప్ర తిపాదనలను ఎంపిక చేసి వాటిని పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఇన్స్పైర్ పోర్టల్లో అప్లోడ్ చేయా లని, ప్రతి ప్రాజెక్టును జిల్లాల వారీగా విడదీసి ఆ ప్రా జెక్టును రూపొందించిన విద్యార్థి ఖాతాలో రూ.10 వే లు జమ చేస్తారన్నారు. విద్యార్థి ఖాతాలో జమైన నగ దుతో ప్రాజెక్టును భౌతికంగా అభివృద్ధి చేసి వాటిని జిల్లా స్థాయిలో నిర్వహించే సైన్స్ ప్రదర్శనలో ఉంచు తారని చెప్పారు. ఈ ప్రదర్శనలో అత్యుత్తమంగా ని లిచిన ప్రాజెక్టును రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసి, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రాజెక్టులుగా ఎంపికై న వాటిని జా తీయ స్థాయికి ఎంపిక చేసి, జాతీయ స్థాయికి ఎంపికై న ప్రాజెక్టుల నమూనాలను మరింత మెరుగుపరుచు కోవడానికి శాస్త్ర, సాంకేతిక మండలి ప్రాజెక్టు రూపొం దించిన విద్యార్థికి మరో రూ. 25 వేలు మంజూరు చే స్తున్నట్లు తెలిపారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు, డివిజన్ స్థాయి ప్రభుత్వ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, సైన్సు ఉపాధ్యాయులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలి: ఎంపీపీ సుంకర శ్రీవల్లి



గోకవరం. ఆగస్ట్ 14 ప్రజాపాలన: ప్రతీ ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలని ఎంపీపీ సుంకర శ్రీవల్లి అన్నారు. మండల కేంద్రమైన గోకవరం పంచాయతీ కార్యాలయంలో సోమవారం నా భూమి నా దేశం, నేలతల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ కొమరం శ్రావణి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముఖ్యఅతిధిగా పాల్గొని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరంలో ప్రాణాలు అర్పించిన వీరులకు వందనం తెలిపారు. దేశ సమగ్రతను కాపాడతామని ప్రతిజ చేశారు. కార్యక్రమంలో భాగంగా కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. అలాగే మట్టిని సేకరించి ఢిల్లీకి పంపించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు సుంకర వీరబాబు, పార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, ఎంపీడీఓ కె.పద్మజ్యోతి, ఈఓపీఆర్డీ రాజేశ్వరరావు, కార్యదర్శి టంకాల శ్రీనివాస్రావు, స్థానిక నాయకులు పులపర్తి బుజ్జి, తోలేటి రాంప్రసాద్, తుమ్మల శివాజీ, పదిలం అప్పారావు, వనం సురేఖ, బొడ్డపాటి వీరచంద్రం, మందపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నా భూమి... నా దేశం... నేల తల్లికి నమస్కారం... వీరులకు వందనం

**ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ట్రైనింగ్ కలెక్టర్ కల్పన శ్రీ**





పల్నాడు జిల్లా. నరసరావుపేట .ఆగస్ట 14 (ప్రజా పాలన ప్రతినిధి) "నా భూమి - నా దేశం, నేల తల్లికి నమస్కారం-వీరులకు వందనం" ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నరస రావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి . సోమవారం నరసరావుపేట పట్టణంలోని పురపాలక సంఘం బాలురుల హైస్కూల్లో లి"నా భూమి - నా దేశం నేల తల్లికి నమస్కారం - వీరులకు వందనం" కార్యక్రమా న్ని ప్రారంభించిన నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు ట్రైనింగ్ కలెక్టర్ కల్పశ్రీ మరియు మున్సిపల్ కమిషనర్ గారు మరియు పాఠశాల సిబ్బంది. అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థుల మరియు పాఠశాల ఉ పాధ్యాయులుతో కలిసి ప్రతిజ్ఞ చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు పాఠశాల క్రీడా ప్రాంగణంలో మొక్కలు నాటి, వీరులకు వందనం చేశారు అదేవిధంగా స్వాతంత్ర సమరయోధుడు కృష్ణమూర్తి అనుభవాన్ని విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు అనంతరం డా. గోపిరెడ్డి గారు మరియు ట్రైనింగ్ కలెక్టర్ కల్పశ్రీ వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు కలిసి సన్మానంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు ట్రైనింగ్ కలెక్టర్ కల్పశ్రీ , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్ లు, డైరెక్టర్లు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు మునిసిపల్ కమిషనర్ , డి.ఈ , వార్డ్ ఇంచార్జ్ లు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలతో కుటుంబాల్లో సంతోషం





నరసరావుపేట నియోజకవర్గం, రొంపిచర్ల మండలంలోని సుబ్బయ్యపాలెం గ్రామంలో గడపబిగడపకుబిమనబిప్రభత్వం కార్యక్రమం 130వ రోజున సుబ్బయ్యపాలెం గ్రామంలో చేపట్టిన గడపబిగడపకుబిమనబిప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులతో కలిసి నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోని భాగంగా ఎమ్మెల్యే గ్రామంలో ప్రధాన వీధి ప్రాంతం సుబ్బయ్య పాలెం నుంచి నేడు తిరిగి ప్రారంభించి గడపబిగడపకు వెళ్లి ప్రజలను కలుసుకుని వారికి గౌ. సీఎం వైయస్ జగన్ ప్రభుత్వం నాలుగేళ్ల పరిపాలనా కాలంలో అందించిన సంక్షేమ పథకాలు అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. అలానే వారికి అర్హత కలిగి ఇంకా ఏమైనా పథకాలు అందకున్నను అటువంటి వారి వివరాలు నమోదు చేయించి వాటి పరిష్కారానికి సహితం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ సందర్భంగా డా. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజల వ్యక్తిగత సమస్యలు పింఛన్లు, రైస్ కార్డులు, సంక్షేమ పథకాలతో పాటు గ్రామంలో గల మంచినీటి సరఫరా, రోడ్లు, కాలువలు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల వంటి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి అప్పటికప్పుడే వారి ముంగిటనే పరిష్కార మార్గాలను చూపడమే కాకుండా అభివృద్ధి పనుల్ని కూడా కొద్ది రోజుల వ్యవధిలోనే ప్రారంభంచేసి పరిష్కరించడం కూడా జరుగుతుంది అని ప్రజలకు పూర్తి బరోసాని కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గరు ప్రజలతో గడపబిగడప మాట్లాడుతూ ప్రజలందరికీ సమన్యాయంతో అర్హతనే ప్రామాణికంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తున్న రాష్ట్ర గౌ, ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని వచ్చే 2024 సార్వత్రిక ఎన్నికల్లో అఖండ విజయాన్ని అందించి మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాలని, సంక్షేమ అభివృద్ధి పాలనకు ప్రజలందరి తోడ్పాటును అందివ్వాలని ప్రజలను గడప గడపన కోరుతూ వారి వద్ద నుంచి ఆశీర్వాదములు తీసుకోవడం జరుగుతుంది. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రంలోనే లక్షలాది కుటుంబాలలో వెలకట్టలేని సంతోషాన్ని నింపుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక విస్మరించిందన్నారు. కానీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రజా సంకల్ప పాదయాత్ర ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేశారని గుర్తు చేశారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఆరోగ్యశ్రీ పథకానికి పూర్వ వైభవం తెచ్చారన్నారు. రెండు వేలకు పైగా జబ్బులను ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చి ఉచిత వైద్యం అందిస్తున్నారని గుర్తు చేశారు. కరోనాను సైతం ఆరోగ్యశ్రీలో చేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. ప్రజలకు మంచి చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండి ఆశీర్వదించాలని కోరారు. గడపబిగడపకుబిమనబిప్రభుత్వంలో తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ, జెడ్పీటీసీ, స్థానిక ఎంపిటిసిలు, సర్పంచ్ లు, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, మండల వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు తహసిల్దార్ , ఎంపిడిఓ, ఏపీవో, ఏపీఎం, ఎలక్ట్రికల్ ఏడిఈ, ఏఈ, హౌసింగ్ ఏఈ, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు స్థానిక గ్రామం పెద్దలు, ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలను స్మరిద్దాం: అంబటి







సత్తెనపల్లి : పజాపాలన :స్వాతంత్రోద్యమంలో బానిస సంకెళ్లు తెంపి ప్రాణత్యాగం చేసిన త్యాగధనుల స్ఫూర్తిని చాటి చెప్పేందుకే నా మట్టి -నా దేశం కార్యక్రమమని రాష్ట్రజలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. సోమవారం పురపాలక శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా పట్టణ వాసులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అమరవీరుకు జోహార్లు చెబుతూ, భారత్ మాతకు జేజేలు పలుకుతూ భారీ సంఖ్యలో ప్రజలునినదించారు. అనంతరం జరిగిన సభలో అంబటి మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో సత్తెనపల్లి నుంచి ఆంధ్ర గాంధీగా పిలబడిన వావిలాల గోపాలకృష్ణయ్య పాల్గొన్నారని , ఆయన స్ఫూర్తిని కొనసాగిద్దామన్నారు. ఆయన సర్వసాధారణ జీవితం ప్రస్తుత రాజకీయ నాయకులకు సాధ్యం కాదన్నారు. ఆయన జయంతి, వర్ధంతిలను వారి మనవడు సోడేకర్ తో కలిసి వైఎస్ఆర్ సిపి ప్రతి ఏడాది ఘనంగా నిర్వహిస్తోందని గుర్తు చేశారు. స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ, త్యాగాల ఫలాలను దుర్వినియోగం చేయకుండా.. దేశ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న నా మట్టి -నా దేశం కార్యక్రమం లో అమరవీరులను స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వావిలాల గోపాలకృష్ణయ్య అన్నకుమారుడు వావిలాల సత్యం , సైనికులు కర్రి బోయిన సుధాకర్, అమరవీరుడు నేలపల్లి నేతాజీ తల్లిదండ్రులు వీరమ్మ, భాస్కర్ రావు లను ఘనంగా సన్మానించారు. వావిలాల ఘాట్ వద్ద ఏర్పాటుచేసిన అమరవీరులకు వందనం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పంచప్రాణ ప్రతిజ్ఞ చేశారు. నేల తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా 75 మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు , కమిషనర్ కొలిమి షమ్మి, వైస్ చైర్మన్ షేక్ నాగూర్ మీరాన్ , పట్టణ కన్వీనర్ సహారా మౌలాలి, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వైయస్సార్సీపి అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు ఉన్నారు.

## చిన్నహైూతురు గ్రామంలోని ఆర్డిటి కాలనీకి నీళ్లు ఎప్పుడు?



ఆలూరు ప్రజాపాలన ప్రతినిధి :కర్నూలు జిల్లా ఆలూరు తాలూకా అస్పరి మండలం చిన్నహైూతురు గ్రామం లో నివసిస్తున్న వంద కుటుంబాలు గత 30 సంవత్సరాలుగా నీళ్లు సమస్య గురుంచి ఆలూరు నియోజికవర్గం అధ్యక్షుడు రామలింగయ్య మాట్లాడుతూ చిన్నహైూతుర్ గ్రామంలో నానా అవస్థలు పడుతున్న గ్రామ పరిస్థితుల గురించి గత 30 సంవత్సరాలు గా గ్రామ అధికారులకు ఎన్నిసార్లు వారి గోడు వినిపించుకున్న ఇప్పటివరకు పరిష్కారం చేయలేదు. ఎందుకని ప్రశ్నిస్తే సమాధానం లేదు. కనీసం అవసరాలు తీర్చుకోవడానికి కూడా నీరు లేదు . ఇలాంటి పరిస్థితులు కల్పిస్తున్నటువంటి అధికారుల పైన ఎవరికి చెప్పాలనో అర్థం కాని పరిస్థితి . ఎన్నోసార్లు ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గారి దృష్టి కూడా తీసుకెళ్ళాము అయినా కూడా మా సమస్య పరిష్కారం కాలేదు అందుకనే ఈరోజు బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి కుటుంబ సభ్యుల తో సంతకాల సేకరణ చేసి ఆదోనిలోనే సబ్ కలెక్టర్ గారికి మరియు ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ గారికి మా వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగినది అయితే గత గడపగడప కార్యక్రమంలో ఇచ్చిన మాట ప్రకారం గా మేము చేస్తామని చెప్పిన అధికారులు అప్పుడు ఇప్పుడు చేస్తామని ముఖం చాటేస్తున్నారు . ఈ సమస్య తొందరలో పరిష్కారం కాకపోతే అస్పరిలో ఉన్నటువంటి ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయాన్ని ముట్టించడానికి సన్నద్ధమవుతామని ప్రభుత్వ అధికారులు కు మేము గుర్తు చేస్తున్నాము. కాబట్టి మా వంద కుటుంబాల పైన దయవుంచి అధికారులు వెంటనే మా సమస్యను పరిష్కారం చేయవలసిందిగా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కోరుతున్నాము ఈ సమస్యను డొంక తిరుగుడు మాటలతో సాగనీయకుండా వెంటనే పరిష్కారం చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ జనరల్ సెక్రటరీ సురేంద్ర తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు



## దుల్కర్, రానా అంటే అమ్మాయిలకు పిచ్చి: నాని




యంగ్ టాలెంటెడ్ యాక్టర్ దుల్కర్ సల్మాన్ హీరోగా అభిలాష్ జోషి దర్శకత్వంలో తెరకెక్కిన భారీ యాక్షన్ మూవీ 'కింగ్ ఆఫ్ కోత'. ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ లో నిర్వహించారు. టాలీవుడ్ హీరోలు నాని, రానా దగ్గుబాటి ఈ వేడుకకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ, అమ్మాయిలు విపరీతంగా అభిమానించే ఇద్దరు హీరోలు ఈ స్టేజి మీదనే ఉన్నారంటూ దుల్కర్ సల్మాన్, రానా గురించి ప్రస్తావించాడు. దుల్కర్, రానా అంటే అమ్మాయిలకు పిచ్చి అని నాని చెప్పుకొచ్చాడు. అలాగే, అసలు సిసలైన పాన్ ఇండియా హీరో అంటే దుల్కర్ సల్మానే అంటూ నాని కామెంట్స్ చేశాడు.అలాగే నాని ఇంకా మాట్లాడుతూ.. 'దుల్కర్ కోసం బాలీవుడ్ నుంచి టాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్ వరకు అందరు డైరెక్టర్లు కథలు రాస్తుంటారని చెప్పుకొచ్చాడు. 'సీతారామం' సినిమాతో దుల్కర్ తెలుగువాడయ్యాడని నాని అన్నారు. అన్నట్టు పాన్ ఇండియా స్థాయిలో రూపుదిద్దుకున్న ఈ 'కింగ్ ఆఫ్ కోతా' చిత్రం ఆగస్టు 24న రిలీజ్ కానుంది. ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్ సరసన ఐశ్వర్య లక్ష్మి కథానాయికగా నటించింది. రితికా సింగ్, అనైకా సురేంద్రన్ తదితరులు ఇతర పాత్రలు పోషించారు. ఇక జీ స్టూడియోస్ వారితో కలిసి వెఫెరర్ ఫిలిమ్స్ వారు గ్రాండ్ లెవెల్లో ఈ మూవీని నిర్మించారు. ఈ సినిమాకు జేక్స్ బిజోయ్ సంగీతం అందించాడు.

## పెళ్లికి రెడీ అయిన క్రేజీ హీరో




టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ పెళ్ళికి రెడీ అయినట్లు తెలుస్తుంది. ఈ హీరో.. తన ఇన్‌స్టాలో ఓ పోస్టు పెట్టారు. 'నా పై ప్రేమ చూపించే అభిమానులకు, శ్రేయోభిలాషులకు ఎప్పటికీ రుణపడి ఉంటాను అని, ఇక తన జీవితంలోని మరో ఘటాన్ని తాను ప్రారభించబోతున్నాను అని, తాను నరికొత్త బంధంలోకి అడుగు పెట్టబోతున్నాను అని.. ఓ ఫ్యామిలీని స్టార్ట్ చేయబోతున్నాను అని.. ఆగస్టు 15న అన్ని వివరాలు తెలియజేస్తాను అంటూ విశ్వక్ సేన్ తన పోస్ట్ లో పేర్కొన్నాడు. విశ్వక్ సేన్ చేసిన ఈ పోస్ట్ ను బట్టి.. ఆయన త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతున్నాడని అర్థమవుతుంది. ఇప్పుడున్న సమాచారం ప్రకారం హైదరాబాద్ లోని ఓ కన్‌స్ట్రక్షన్ కంపెనీ ఓనర్ కుమార్తెతో విశ్వక్ సేన్ పెళ్లి ఖాయం అయినట్లు పుకార్లు వినిపిస్తున్నాయి. పైగా ఆమె విశ్వక్ సేన్ కి స్కూల్ ఫ్రెండ్ అని, వీరిద్దరూ గత కొంత కాలంగా ప్రేమలో ఉన్నారని, విశ్వక్ సేన్ ప్రేమకు ఇరు కుటుంబాలు కూడా అంగీకారం తెలిపాయి అని తెలుస్తోంది. ఐతే, ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తే తప్పితే పూర్తిగా నమ్మలేం. ఇక సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం మూడు సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు విశ్వక్ సేన్.

## 'డబుల్ ఇస్మార్ట్' పై మరో క్రేజీ అప్ డేట్




ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ పోతినేని – డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ మరోసారి ఇస్మార్ట్ శంకర్ సీక్వెల్ 'డబుల్ ఇస్మార్ట్' కోసం జతకడుతున్న సంగతి తెలిసిందే. ఔట్ అండ్ ఔట్ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ గా రాబోతున్న ఈ చిత్రం షూటింగ్ థాయిలాండ్ లో స్టార్ట్ అయిన సంగతి తెలిసిందే. కాగా ఈ షూటింగ్ లో ఇంటర్వెల్ సీక్వెన్స్ ను షూట్ చేస్తున్నారు. సంజయ్ దత్ విలన్ పాత్ర ఈ సీక్వెన్స్ లోనే రివీల్ అవుతుందని.. రామ్ పై అటాక్ చేస్తూ.. సంజయ్ దత్ చాలా వైల్డ్ గా ఈ సీక్వెన్స్ లో కనిపిస్తాడని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సీన్స్ నే షూట్ చేస్తున్నారు.ఈ సినిమా మహా శివరాత్రి సందర్భంగా మార్చి 8, 2024న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం మరియు హిందీ భాషల్లో విడుదల కానుంది. పూరి జగన్నాథ్ మరియు ఛార్మి కౌర్ కలిసి పూరీ కనెక్ట్స్‌పై, విషు రెడ్డి సీఈవోగా ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఇస్మార్ట్ శంకర్ రామ్ కెరీర్ లోనే అత్యధిక వసూళ్లు రాబట్టింది. మరి డబుల్ ఇస్మార్ట్ ఏ రేంజ్ లో సక్సెస్ అవుతుందో చూడాలి.

## సొంత దుకాణంలో నగలు వేసుకోని తమన్నా!



మిల్కీ బ్యూటీ తమన్నా సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. సీనియర్ హీరోలకు పర్ఫెక్ట్ ఛాయిస్ కొత్త జర్నీ సాగిస్తుంది. ఇప్పటికే వెంకటేష్..చిరంజీవి లాంటి స్టార్స్ తో రొమాన్స్ చేసింది. బాలకృష్ణ.. నాగార్జున లాంటి సీనియర్లతోనూ పనిచేస్తే దాదాపు అన్ని తరాల్ని కవర్ చేసిన హీరోయిన్ జాబితాలో చేరిపోతుంది. ఇక అమ్మడు వాణిజ్య ప్రకటనలు చేయడంలో దిట్ట అని కెరీర్ ఆరంభంలోనే నిరూపించుకుంది. ఓ వైపు సినిమాలు..మరో వైపు బ్రాండింగ్స్ ని ఎండార్స్ చేస్తూ రెండు చేతులా సంపాదనే ఆ నాడే ప్రారంభించింది. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా యాడ్స్ మాత్రం తప్పకుండా చేసేది. వాటి ద్వారానే కోట్ల ఆదాయం సమకూరేది. అందులోనూ బంగారు ఆభరణాల ప్రచార కార్యక్రమాల్లో తమన్నా ఎంత అందంగా మెరిసిపోయేదో చెప్పాల్సిన పనిలేదు. ఒళ్లంతా బంగారం తో నింపేసిన ఎన్నో ప్రకటనల్లో నటించింది. తమన్నా చీర కట్టి...బంగారు ఆభరణాలు ధరించిందంటే ఆ ఆభరణాలకే వన్నె వచ్చేది. లిస్టర్ గాయని మరి తమన్నా రియల్ లైఫ్ లో బంగారం ధరిస్తుందా అంటే వాటి జోలికే పోదుట. అవును ఈ విషయాన్ని తమన్నా స్వయంగా తెలిపింది. తమన్నా తండ్రికి సొంతంగా బంగారు ఆభరణాల దుకాణాలే ఉన్నాయట. వాటిలో రకరకాల డిజైన్లు..మోడల్స్ ఉంటాయట. కానీ వాటిని ఏ రోజు ధరించలేదుట. తల్లిదండ్రులు బంగారంతో వేసుకోని బయటకు వెళ్లమంటే అస్సలు ఒప్పుకునేది కాదట. తనకిష్టమైన లంగావోళి ధరించినప్పుడైనా వేసుకోమని బ్రతిమలాడుతారుట. కానీ ససేమీరా ఒప్పుకోదుట. కానీ సంపాదన కోసం బయట దుకాణాల్లో బంగారం ఒళ్లంతా ధరించాల్సి వస్తుందని తెలిపింది. తమన్నా ఇటీవలే రిలీజ్ అయిన జైలర్, భోళా శంకర్ సినిమాల్లో నటించిన సంగతి తెలిసిందే. ఇద్దరు అగ్ర హీరోలతో కలిసి నటించిన సినిమాలు ఒకేసారి రిలీజ్ అవ్వడం విశేషం. అయితే జైలర్ హిట్ టాక్ తెచ్చుకున్నా..భోళా శంకర్ మాత్రం విమర్శలపాలైంది. ఇందులో అమ్మడు చిరంజీవికి జంటగా నటించింది.

## మహేశ్ కోసం రూ.4కోట్ల భారీ సెట్..



సూపర్ స్టార్ మహేశ్ బాబు హీరోగా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా గుంటూరు కారం. భారీ బడ్జెట్‌తో కంప్లీట్ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ సినిమా మొదటి నుంచి కష్టాలను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. సినిమాలోని నటీనటులు, టెక్నీషియన్స్.. బిగ్‌బాస్ హౌస్ కెంటెస్టెంట్ తరహాలో ఒక్కొక్కరుగా ఎలిమినేట్ అవుతూ వస్తున్నారు. దీంతో మూవీ షూటింగ్ బ్రేక్ పడుతూ వస్తోంది. అయితే తాజాగా ఈ సినిమా షూటింగ్ ఎట్టకేలకు ప్రారంభం కానుందని తెలిసింది. ఫ్యామిలీతో కలిసి రెండు వారాల క్రితం ఫారెన్ టూర్‌లో మహేశ్ బాబు తిరిగి వచ్చేస్తున్నారట. దీంతో ఆగస్ట్ 16నుంచి కొత్త షెడ్యూల్ ప్రారంభించేందుకు మూవీటీమ్ సన్నాహాలు చేస్తున్నారని సమాచారం అందింది. మహేశ్ రాగానే సెట్స్‌లో జాయిన్ అవ్వనున్నారు. అలాగే ఇటీవలే సినిమాటోగ్రాఫర్ పీఎస్ వినోద్ తప్పుకున్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. దీంతో కొత్త సినిమాటోగ్రాఫర్‌గా బాధ్యతలు ఎవరు తీసుకుంటారా అని ఆసక్తి మొదలైంది. తాజాగా దీనిపై కూడా ఓ క్లారిటీ వచ్చింది. పీఎస్ వినోద్ స్థానంలో మనోజ్ పరమహంస కొత్త సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించనున్నారని సమాచారం. ఆగస్ట్ 16న ఈయనతో షూటింగ్ చేయబోతున్నారట. మరో ఆసక్తికర విషయమేమిటంటే.. సాధరణంగా త్రివిక్రమ్ సినిమా అంటే సెట్స్ ఎంత క్లాస్ అండ్ కాస్ట్లీగా ఉంటాయో తెలిసిన విషయమే. ఇప్పుడు ఈ కొత్త షెడ్యూల్ కోసం ఓ స్పెషల్ సెట్ వేయబోతున్నారట. ఓ ప్రైవేట్ స్టూడియోను అద్దెకు తీసుకుని అందులో దాదాపు రూ. 4కోట్లు ఖర్చు పెట్టి మరీ భారీ సెట్ నిర్మించబోతున్నట్లు తెలిసింది. ఎంతో ప్రత్యేకంగా ఈ సెట్‌ను తీర్చిదిద్దుతున్నారట. ఇందులోనే కొత్త షెడ్యూల్ చిత్రకరించనున్నారని సమాచారం అందింది. ఇకపోతే ఈ సినిమాలో హీరోయిన్లుగా శ్రీలీల, మీనాక్షి చౌదరి నటిస్తున్నారు. ఈ ఇద్దరితో పాటు సినిమాలోని ఇతర కీలక పాత్రలపై ఈ కొత్త షెడ్యూల్‌లో చిత్రీకరణ జరపనున్నారట. తమన్ సినిమకు స్వరాలు సమకూరుస్తున్నారు. ఇప్పటికే రీసెంట్‌గా మహేశ్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన రెండు కొత్త మాస్ పోస్టర్లు మహేశ్ అభిమానులను బాగా ఆకట్టుకున్నాయి. సినిమాను హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.












Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.